ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 15, మే 2024 16 పేజీలు



16వ పేజీలో...

## స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట భద్రత

ఈవీఎంల తరలింపు ప్రక్రియ పూర్తి

స్ట్రాంగ్‌రూమును తనిఖీ చేసిన జిల్లా రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్

మధ్యపేజీలో...



# ఓట్ల వేటలో నామ సెల్ఫ్ గోల్?

- కాంగ్రెస్ గెలుపు ఖాయమంటున్న రాజకీయ పరిశీలకులు
- నామ పేరు ప్రకటించినా ప్రజల్లోకి వెళ్లని బీఆర్ఎస్ అభ్యర్థి
- 4 లక్షల ఓట్లున్న ఖమ్మం, కొత్తగూడెంపై పట్టుకోల్పోయిన బీఆర్ఎస్
- పోలింగ్ రోజు కనిపించని కేసీఆర్ పర్యటనకు వచ్చిన జోష్

**చివరి 48గంటల్లో చతికిలపడ్డ బీఆర్ఎస్**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: ఓట్ల వేటలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు సెల్ఫ్ గోల్ అయ్యారా...? పూలమ్మిన చోటే కట్టెలమ్మే పరిస్థితి వస్తుందని బీఆర్ఎస్ అంతర్మథనం చెందుతోందా...? 2019 ఎన్నికల్లో 1లక్షా 68వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందిన ఎంపీ నామ నాగేశ్వరరావు ఈ సారి అత్యంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారా...?అనే చర్చ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ప్రధానంగా నామ కారు స్టీరింగ్‌ను వదిలేసి ఎన్నికలకు 48గంటల ముందే చెతులెత్తేసారు. మూడు నెలల ముందే సాక్షాత్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తమ అభ్యర్థిగా ఖమ్మం నుండి తాజా ఎంపీ నామ నాగేశ్వరరావు మళ్లీ బరిలో నిలిచి గెలుస్తారని సగర్వంగా ప్రకటించారు. దీంతో దాదాపు 90రోజుల పాటు ప్రజలను కలిసి, ప్రజల్లోకి వెళ్లి బీఆర్ఎస్ గెలుపును ఖాయం చేసుకోవాల్సిన ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విచిత్రంగా ప్రజాక్షేత్రానికి దూరమై పోయారు రకరకాల కారణాలు చూపి ఎన్నికల ప్రచార సమయాన్ని వృధా చేశారు. నామ అభ్యర్థిత్వాన్ని అధిష్టానం ప్రకటించినప్పటికి ఆయన కనీస స్పందన లేకపోవడంతో పార్టీ మారుతున్నారనే ప్రచారం కూడా బలంగా వినిపించింది. వీటన్నింటికి నామతో పాటు ఆయన అనుచరగణం వ్యవహరించిన తీరే కారణమైందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# దిగుమతికి నిబంధనలివి



అశ్వారావుపేట-ప్రభాతవార్త : తెలంగాణా రాష్ట్రమంతా ఆయిల్‌పాం విస్తరణంటూ., టిఎస్ ఆయిల్‌ఫెడ్ గత ప్రభుత్వ హయాంలో సాగించిన హడావిడి అందరికీ తెలిసిందే. ఆ క్రమంలో పలు దేశాలనుంచి దాదాపు రూ.50కోట్లకు పైగా డబ్బు ఖర్చు చేసి అంట్లు తెప్పించుకున్నారు మన సమాఖ్య అగ్రజులు. ఒక్కసారి ఆ వివరాలను పరిశీలిద్దాం. ఆ తరువాత ఇందులోని మర్మాన్ని చర్చిద్దాం. 2021-2022, 2022-2023 ఆర్థిక సంవత్సరాల్లో పలు దేశాలనుంచి ఏకంగా 82లక్షల12000 సీడ్‌లింగ్స్‌ని దిగుమతి చేసుకోవడం జరిగింది. 2021-2022 ఫైనాన్షియలియర్‌లో మలేషియానుంచి (ఎఫ్‌జివి) 31లక్షల50వేలు, కోస్టారికా (ఎఎస్‌డి) 9లక్షల92వేలు, ఇండోనేషియా-థాయిల్యాండ్ దేశాల్లో (సిఎంఎలైట్) నుంచి మొదటిది 6లక్షల70వేలు, రెండోది 2లక్షల 50వేలు ఇలా మొత్తం కలిపి ఈ ఆర్థిక సంవత్సరంలో 50లక్షల62వేల సీడ్‌లింగ్స్‌ని ఆర్డర్‌మీద తెప్పించారు.

- పామాయిల్ అంట్ల కొనుగోళ్లు
- 82లక్షల సీడ్‌లింగ్స్ ఇంపోర్ట్ చేసుకున్న ఆయిల్‌ఫెడ్
- ఆఫ్‌టైప్ ప్లాంట్స్ కల్లోలానికి కారణాలు వెదకాలి
- ఓ మంత్రి పేరుచెప్పి పబ్బంగడుపుతున్న అధికారి
- ఈ సార్‌కి విలేకరులు బెదిరిపోతున్నారట



మధ్యపేజీలో...

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు ఎదురు దెబ్బ

**బీజాపూర్ జిల్లాలో 30 మంది మావోయిస్టులు లొంగుబాటు**



మధ్యపేజీలో...

- వరుస లొంగుబాట్లతో సతమతం
- 9 మందిపై రూ.39లక్షల రివార్డు
- వివరాలు వెల్లడించిన డీఐజీ ఎస్కే మిత్ర., ఎస్పీ జితేంద్రయాదవ్

## అధికారులకు అభినందనలు

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా





16వ పేజీలో...

# కోర్టు భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**
కోదాడలో నూతన కోర్టు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎంఎల్ఏ పద్మావతిలకు పలువురు న్యాయవాదులు విన్నవించారు. కోదాడలో గతంలో 2 కోర్టులు ఉండగా, మరో రెండు కోర్టుఉ ఏర్పాటు చేశారని, మొత్తం 4 కోర్టులు పని చేస్తున్నాయని న్యాయవాదులు వారికి తెలిపారు. కోదాడలో 5 కోర్టుల భవన నిర్మాణానికి గత ఫిబ్రవరి 22న శంకుస్థాపన జరిగిందని, నిర్మాణ పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదని వారి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత నిర్మాణ పనులపై దృష్టి సారించి, పనులు వేగవంతం అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో సీనియర్



న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మినారాయణ రెడ్డి, మేకల వెంకట్రావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, న్యాయవాదులు ఈదుల కృష్ణయ్య, చల్లా కొండల్ రెడ్డి, ముల్కా వెంకట్ రెడ్డి, కేఎల్ఎన్ ప్రసాద్, బండి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాల నేపథ్యంలో వ్యక్తి ఆత్మహత్య

**క్రైం ఖమ్మం, మార్చి 14, ప్రభాతవార్త:**



మండలంలో కుటుంబ కలహాల పట్ల ఓ వ్యక్తి నిండు జీవితాన్ని బలి తీసిన సంఘటన వెలుగులోకి వచ్చింది.పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మల్లయ్యగూడెం గ్రామానికి చెందిన హట్యతండ ఏరియాలో మంగళవారం కుటుంబ కలహాల నేపథ్యంలో శంకర్ అనే వ్యక్తి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో పోలీసులు అక్కడకి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై అసత్య ప్రచారాలను ఖండించాలి

-ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బాలికలకు విద్యానందిస్తున్న కళాశాల యాజమాన్యంపై కక్ష సాధింపు సరికాదు

-గ్రామీణ ప్రాంత విద్యార్థినీలకు సాంకేతిక విద్యనందిస్తున్న కళాశాలకు అండగా ఉంటాం

-గిరిజన విద్యార్థి సంఘ నాయకుడై ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు చదువుతున్న కళాశాలపై ఫిర్యాదులు చేయడం సరికాదు

-ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో త్వరలో జేఎస్టీయూ విసిని కలుస్తాం

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలోని ఏకైక మహిళా కళాశాలగా గుర్తింపు పొందిన కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై కొందరు వ్యక్తులు చేస్తున్న అసత్య ప్రచారాలను ఎల్‌హెచ్‌పీఎస్ సంఘం పక్షాన ఖండిస్తున్నట్లు రాజు నాయక్‌లు తెలిపారు. మంగళవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల బాలికలకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్న కళాశాల కిట్స్ కళాశాల అన్నారు. యూనివర్సిటీలో విద్యార్థి సంఘ నాయకుడిగా చలామణి అవుతూ గ్రామీణ ప్రాంతా విద్యార్థులు చదివే



కళాశాలకు అనుమతులు రాకుండా ఫిర్యాదులు చేయడం సమంజసం కాదన్నారు. బేటి పడావో బేటి బచావో అనే నినాదానికి అనుగుణంగా కళాశాల బాలికలకు ప్రమాణాలతో కూడిన విద్యానందిస్తుందన్నారు. కళాశాల యాజమాన్యం ఎంతోమంది పేద విద్యార్థినీలకు విద్యతో పాటు ఉచిత వసతి కూడా కల్పిస్తుందన్నారు. కళాశాల నుండి వందలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యాలభ్యసించి ఉన్నత లక్ష్యాలకు చేరుకున్నారని తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు అండగా ఎల్‌హెచ్‌పీఎస్ ఉంటుందన్నారు. త్వరలో ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో జేఎస్టీయూ విసిని కలుస్తామన్నారు. ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు నాగేశ్వరరావు నాయక్, నాయకులు సంజయ్ గాంధీ, నాగరాజు శివాజీ నాయక్, బాలాజీ నాయక్, భోజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మెజార్టీ స్థానాల్లో బీజేపీ గెలుపు

**నడిగూడెం, మే14, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో మెజార్టీ స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని మండల బీజేపీ ఇంచార్జ్ బండారు కవితా అమరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో మంగళవారం ఎన్నికల పోలింగ్‌పై సమీక్షా సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. భువనగిరిలో బీజేపీ అభ్యర్థి గెలుపొందుతారని అన్నారు. నల్గొండలో కూడా బీజేపీ గెలుపుకు అవకాశాలు ఉన్నాయని అన్నారు. కార్యకర్తలు, నాయకులు, ఎంతో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా రెట్టింపు ఉత్సాహంతో పాల్గొని బీజేపీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్, నాయకులు లతీఫ్, శోభారాణి, వీరబాబు, పాపయ్య, నాగరాజు, బాలకృష్ణ, గురవయ్య, శ్రీనివాసరెడ్డి, పరబ్రహ్మాచారి, కళ్యాణ్, లక్ష్మీకాంత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నీటిని వాడడంతో నీటి ఎద్దడి

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**
పట్టణంలోని శ్రీనివాస నగర్ ఏరియాలో ఒక వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం బోరును ఏర్పాటు చేసుకుని బోరు నుండి నీటిని సదరు ఇంటి నిర్మాణానికి కాకుండా సుమారు అర కిలోమీటర్ దూరంలో ఉన్న వాటర్ ప్లాంట్‌కు అండర్ గ్రౌండ్ పైపుల ద్వారా తరలిస్తుండడంతో శ్రీనివాస్ నగర్ ఏరియాలో నివాస గృహాల వారు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని ఆ కాలనీవాసులు మంగళవారం మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటు చేసుకున్న బోరు నుండి అక్రమంగా వాటర్ ప్లాంట్‌కు




పంపించడంతో నివాస గృహాల వారి బోర్లు ఎండిపోయి నీరు రావడం లేదని ఆరోపించారు. తక్షణమే మున్సిపల్ అధికారులు ఈ నీటి అక్రమ పంపిణీ కట్టడి చేసి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## భారీ మెజార్టీతో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**నడిగూడెం, మే14, ప్రభాతవార్త :**



నల్గొండ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలు పొందడం ఖాయమని ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్గొండ పార్లమెంట్ పరిధిలో ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని పోలింగ్ సరళి తెలియపరుస్తుందని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ లోక్‌సభ పరిధిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు ఉత్సాహంగా పనిచేశారని అన్నారు. భారీ మెజార్టీ వచ్చేందుకు ఎంతగానో కృషి చేసినందున కృతజ్ఞతలు తెలిపారు. నడిగూడెం మండలంలో కూడా కాంగ్రెస్ అభ్యర్థికి 10వేల మెజార్టీకు పైగా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మండలంలో పోలింగ్ సరళి 77.79 శాతం

**మునగాల, ప్రభాతవార్త :**
మండలంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మండల సరళి 77.79 శాతం నమోదైంది. వివరాలలోకి వెళితే .. నేలమర్రిలో 2079 -1563 కాగా 75 %, ఈదులవాగు తండా 395 - 325 కాగా 82% వెంకటాపురం 851-663 కాగా 77.9%, తాడ్వాయి 1884 - 1570 కాగా 83.3%, మాధవరం 1649 - 1260 కాగా 76.4%, జగన్నాథపురం 1108-853 కాగా 76.9%, నరసింహులగూడెం 2420-1972 కాగా 81%, రేపాల 1719-1350 కాగా 78.5%, సీతానగరం 740-496 కాగా 67%, విజయరాగపురం 1382-1032 74.6%, కలకోవా 2068-1554 కాగా 75%, నారాయణగూడెం 1592-1415 కాగా 88.8%, మునగాల 5286-3858 కాగా 72.9%, గణపవరం 1298-1017 కాగా 78.3%, కొక్కిరేణి 843-638 కాగా 75.6%, తిమ్మారెడ్డిగూడెం 1043-873 కాగా 83.7%, బరకత్‌గూడెం 2886-2330 కాగా 80%, కృష్ణానగర్ 798-691 కాగా 86%, ముకుందాపురం 2204-1665 కాగా 75.5%, కోదండరాంపురం 857-623 కాగా 72.6%, ఆకుపాముల 1751-1357 కాగా 77.4%, నరసింహాపురం 1023-804 కాగా 78.5% పోలింగ్ సరళి నమోదైంది. మండల వ్యాప్తంగా 35876 ఓటర్లకు 27909 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 77.79% నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంతో తొలగిన ఇక్కట్లు

**నడిగూడెం, మే14, ప్రభాతవార్త :**



మండలంలోని వివిధ గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తొలగాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఎమ్మెల్యే, ఎంపీ కోటాల కింద మంజూరైన నిధులతో అంతర్గత సీసీ రోడ్లను నిర్మించారు. వర్షాకాలంలో వీదులన్ని బురదమయంగా తయారవ్వడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. ప్రస్తుతం 80 శాతం వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లను నిర్మించడంతో ప్రజల ఇబ్బందులు గట్టెక్కాయి. ఇంతకు ముందు వర్షం కురిస్తే గుంతలు పడి వర్షపు నీరు నిల్వ ఉండి రాకపోకలకు ఇబ్బంది కలగడంతో పాటు నీరు నిల్వ ఉండడంతో దోమలు చేరి వ్యాధులు వ్యాపించేవి. సీసీ రోడ్ల నిర్మాణంతో వర్షం కురిసిన నీరు నిల్వ ఉండకపోవడంతో ఎలాంటి వ్యాధులు ప్రబలడం లేదు. నడిగూడెం, సిరిపురం, రామాపురం, వల్లాపురం, బృందావనపురం, కాగితరామచంద్రాపురం, తదితర గ్రామాలలో 80 శాతం మేరకు సీసీ రోడ్లను నిర్మించారు. ఇంకా అవసరం ఉన్న చోట్ల రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు.

## వర్షం రాకతో చల్లబడిన వాతావరణం

**నడిగూడెం, మే14, ప్రభాతవార్త :**



మండలం కేంద్రమైన నడిగూడెంలో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. కొద్ది రోజులుగా తీవ్ర ఉష్ణోగ్రతలతో జనం బెంబేలెత్తుతున్నారు. ఉక్కపోతకు తోడు ఎండ తీవ్రతల కారణంగా బయటకు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. ఒక్కసారిగా వర్షం రావడంతో వీధులన్ని జలమయం అయ్యాయి. పలు చోట్ల మురుగు కాలువల్లో నీరునిల్వ ఉండడంతో రహదారులపై మురుగు నీరు ప్రవహించింది. అర్ధగంట సేపు ఆగకుండా వర్షం కురవడంతో వాతావరణం చల్లబడి జనం ఉపశమనం పొందారు.

# కేసీఆర్ రోడ్‌షో ప్రజల్లో మార్పు తెచ్చింది

### విలేకరుల సమావేశంలో నామ



ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: ఖమ్మం పార్లమెంటు పరిధిలోని ప్రజలంతా తనపక్ష అనే నిలివారని తన గెలుపు ఖాయం అయిందని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌రావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌రోడ్‌షో తర్వాత ప్రజల్లో మార్పు వచ్చిందని అన్నారు. కేసీఆర్ ప్రసంగాలు విన్న ప్రజలు 100 రోజుల కాంగ్రెస్ పాలనతో బీఆర్ఎస్ సంక్షేమ పాలనను పోల్చి చూసుకున్నారని ప్రధానంగా రైతులు కేసీఆర్ పరిపాలన బాగుందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్‌కు అండగా నిలిచారని ఆయన అన్నారు. తాతా మధు వద్దిరాజు రవిచంద్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఖమ్మంజిల్లా ప్రజలు విద్యులని రాజకీయ చైతన్యం కలిగిన వారిని ఖచ్చితంగా టిఆర్ఎస్‌కు అండగా నిలిచారని ఈ ఎన్నికల్లో నామ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నామ మాట్లాడుతూ మంచి మెజార్టీతో తాను గెలుస్తానన్న నమ్మకం, విశ్వాసం ఉందని అన్నారు. ఏ గ్రామం వెళ్లిన కులమతాలకతీతంగా తనను ఆశీర్వదించి మద్దతుగా నిలిచారని చెప్పారు. ఓటు సైలెంట్‌గా వేశారని పేర్కొన్నారు. ఈ ఆరు నెలల కాలంలో తాగు, సాగునీరు, కరెంట్ కోతల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ఖచ్చితంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీఆర్ఎస్‌కే పడిందని భావిస్తున్నామని తెలిపారు. ఏది ఏమైనా తనకు అనుకూలంగా మంచి ఫలితాలు వస్తాయనే గట్టి నమ్మకం ఉందని చెప్పారు. తన విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు, సీనియర్ నాయకులు, జిల్లా, మండల గ్రామ, బూత్‌స్థాయి నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేకించి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు. నామ విజయానికి కృషి చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు సిబ్బందికి కూడా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తల్లో ఉత్తేజం నింపిన కేసీఆర్, హరీష్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఉప్పల వెంకటరమణ, కూరాకుల నాగభూషణం, బిచ్చాల తిరుమలరావు, పగడాల నాగరాజు, ఆర్జేసీ కృష్ణ, బెల్లం వేణుగోపాల్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో 74.02 శాతం పోలింగ్ నమోదు

### పోలింగ్ ప్రశాంతం, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన




ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, ప్రజలు, ఓటర్లు, అధికారులు మీడియా ప్రతినిధులు అందరికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి: సోమవారం నల్లగొండ పార్లమెంట్ స్థానానికి నిర్వహించిన ఎన్నికలలో 74.02 శాతం పోలింగ్ నమోదయినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎలాంటి వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని ఆమె వెల్లడించారు. ఈ నెల 13న ఉదయం 7 గంటలకు ప్రారంభమైన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగిందని, కిన్ని చోట్ల ఓటింగ్ సమయానికి ముందే వచ్చి క్యూ లైన్లో ఉన్న ఓటర్లకు టోకెన్లు అందజేసి పోలింగ్ నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు

# స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచిన పోలైన ఈవీఎంలు





నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి: నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలన్నింటిని అనుశెట్టి దుప్పలపల్లి గోదాంలో ఆయా నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీ సమక్షంలో, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు హాజరుకాగా, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందన దీప్తి ఆధ్వర్యంలో ఈవీఎంలను భద్రపరచడం జరిగింది. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములతో పాటు, దుప్పలపల్లి గోదాం మొత్తం పూర్తిగా సిఆర్‌పిఎఫ్ భద్రత, పోలీస్ భద్రతతో ఉంచడం జరిగింది. సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత ఆయా అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా ఈవీఎంలు అన్ని దుప్పలపల్లి గోదాంకు చేరుకోగా వాటన్నిటినీ స్ట్రాంగ్ రూములలో ఉంచి ఎన్నికల పరిశీలకుల సమక్షంలో వాటికి సీల్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్‌తో పాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ఆర్డీవోలు, అడిషనల్ ఎస్పీ రాములు, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు, డిఆర్‌డిఓ నాగిరెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న, డిఎస్పీ శివరామిరెడ్డి, జిల్లా అధికారులు, ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ విజయ్, చంద్ర వదన తహశీల్దారులు తదితరుల తో పాటు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి శంకర్ నాయక్, బీఆర్ఎస్ నుండి పంకజ్ యాదవ్, బీజెపి నుండి నూకల నరసింహారెడ్డి, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు గోలి సైదులు, చోలేటి ప్రభాకర్, సిరిశాల సీనయ్య స్వతంత్ర అభ్యర్థుల తరఫున వారి ప్రతినిధులు యాదగిరి, నరసింహా ఉన్నారు.






# నేరాలు-దారుణాలు

## తొలిదశ ఉద్యమకారుడు కొలిశెట్టి రాందాస్ మృతి





ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు తెలంగాణ ప్రజా సమితి పార్టీని స్థాపించి ఎన్నో పోరాటాలు చేపట్టిన ఇల్లెందు వాసి కొలిశెట్టి రాందాస్ మంగళవారం తుదిశ్వాస విడిచారు. కొలిశెట్టి రాందాస్ మరణ వార్తతో ఇల్లెందుకు చెందిన ఉద్యమకారులు దిండిగాల రాజేందర్, సిలివేరు సత్యనారాయణ, చందా చంద్రశేఖర్, ఆదెపు రాంచందర్‌రెడ్డి, రాజిరెడ్డి తీవ్రదిగ్భ్రాంతికి గురైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి జిల్లాలో తెలంగాణ ఉద్యమం సందర్భంగా సబ్బండ వర్గాలను కలుపుకుని స్వరాష్ట్ర ఏర్పాటుకు కదం తొక్కారని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి పురిటిగడ్డైన ఇల్లెందు పురిటిగడ్డకావడం రాందాస్ నాంది పలకడం ఇల్లెందుకే గర్వకారణమని అన్నారు. రాందాస్ ఆత్మకు శాంతిచేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేరంగు పోశం, సాగర్, రమేశ్, షేక్ అబ్దుల్ నబి, రావచల్లి శ్రీనివాస్, పివి కృష్ణారావు, గిన్నారపు రాజేశ్, రాజశేఖర్, నిఖిల్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా... డ్రైవర్ మృతి

లక్ష్మీదేవిపల్లి, మే 14 - ప్రభాతవార్త:





ఇసుక ట్రాక్టర్ అన్‌లోడ్ చేసి వస్తున్న క్రమంలో అతివేగంగా వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కొట్టడంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని గడ్డిగుట్టకు చెందిన అవివాహితుడైన ధరావత్ మోతీలాల్ (24) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తెలగరామవరం ప్రాంతానికి చెందిన పూర్ణచందర్ అనే ట్రాక్టర్ యజమాని వద్ద మోతీలాల్ డ్రైవర్‌గా చేస్తున్నాడు. ఈ క్రమంలో ఇసుక అన్‌లోడ్ చేసి ఖాళీ ట్రాక్టర్‌తో కారుకొండ వైపు వేగంగా వస్తున్న క్రమంలో శ్రీనిధి ఫంక్షన్ హాల్ సమీపంలో ట్రాక్టర్ అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ మోతీలాల్‌కు బలమైన గాయాలయ్యాయి. వెంటనే కొత్తగూడెంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మోతీలాల్ మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు మండల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్నికల నిర్వహణ సంతృప్తికరం

### : కలెక్టర్ వెంకట్రావు

ప్రభాతవార్త, సూర్యాపేట: లోక్‌సభ ఎన్నికల నిర్వహణ సంతృప్తినిచ్చిందని ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులు, ప్రజలకు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అభినందనలు తెలిపారు. మార్చి 16 నుండి మే 13 వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ సహకారాలు మరువలేనివి అన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఎండలను సైతం లెక్కచేయకుండా ఓటు హక్కు వినియోగించుకున్నారని, గత లోక్‌సభ ఎన్నికల కంటే ప్రస్తుతము అధికంగా పోలింగ్ శాతం నమోదు అయిందన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో 10,00,012 ఓటర్ల గాను 7,46,743 శాతం పోలింగ్ నమోదైనట్లు కలెక్టర్ వెంకట్రావు తెలిపారు.




# ఓటర్లకు, కార్యకర్తలకు, మిత్రపక్షాలకు కృతజ్ఞతలు

## -డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లా పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపును కోరుతూ ఓట్లు వేసిన ఓటర్లకు, కష్టపడిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, మిత్రపక్షాలైన సీపీఐ, సీపీయం, తెలుగుదేశం, తెలంగాణ జన సమితి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎన్నికల విజయవంతానికి కృషి చేసిన అధికారయంత్రాగానికి ఏఐసీసీ సభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య మంగళవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికలు ఆద్యాంతం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడిన తీరు ప్రశంసనీయమన్నారు. దేశంలో రాహూల్‌గాంధీని ప్రధానిలా చూడాలని ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొని కాంగ్రెస్‌కు అనుకూలంగా పెద్ద ఎత్తున ఓటింగ్ చేశారన్నది ఓటింగ్ సరళిని పర్యవేక్షిస్తూ అర్థమైందని అన్నారు.



మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోరిక బలరాంనాయక్, రామ సహాయం రఘురాంరెడ్డిలు అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుస్తున్నా రని జోష్యం చెప్పారు. త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ, మండల పరిషత్ ఎన్నికల్లో కూడా ఇదే రకమైన స్ఫూర్తితో కాంగ్రెస్ శ్రేణులు నడుం బిగించాలని, కాంగ్రెస్ గెలుపు కోసం ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని వీరయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# నేడు ఆల్‌పెన్షనర్స్ కార్యాలయంలో ఉచిత నేత్రవైద్యశిబిరం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని పాత ఎల్ఐసీ రోడ్డులో గల ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయం నందు బుధవారం కంటి వైద్యశిభిరం నిర్వహించడం జరుగుతుందని డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్‌లోని శరత్ మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా పరీక్షలు నిర్వహించి కంటి సమస్య కలిగిన వారిని ఆసుపత్రి వాహనంలో తీసుకుని వెళ్ళి ఆపరేషన్ చేసి తిరిగి తీసుకుని వస్తారని, క్యాటరాక్ట్ కలిగిన వారికి ఉచితంగా మందులు, రవాణా సౌకర్యం కల్పించి ఆపరేషన్‌లు నిర్వహించి తిరిగి భద్రాచలంలోని కార్యాలయం వద్ద దింపుతారని తెలియజేశారు. కార్యాలయానికి వచ్చే వారు తప్పనిసరిగా హెల్త్ కార్డులు తీసుకురావాలని, ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు పరీక్షలు నిర్వహిస్తారని, అలాగే ఆరోగ్య శ్రీ కార్డు కలిగిన వారికి కూడా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రకటనల విడుదల చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి డీ.కృష్ణమూర్తిలు ఉన్నారు.

# భారీ మెజార్టీతో కాంగ్రెస్ గెలుపు ఖాయం

*భద్రాచలంటౌన్, మే14, ప్రభాతవార్త :*



మహబూబాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు, పాత మార్కెట్ వర్తక సంఘం సభ్యుడు కలిగినిడి వినోద్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని పోలింగ్ సరళి తెలియపరుస్తుందని అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య, స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు ఉత్సాహంగా పనిచేశారని అన్నారు. భారీ మెజార్టీ వచ్చేందుకు అవిరళ కృషి సల్పిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్‌లోని 7 నియోజకవర్గాల్లో అత్యధిక మెజార్టీ భద్రాచలం నియోజకవర్గంలోనే వస్తుందని వినోద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# గాయపడిన కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వీరయ్య

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని కే.లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు అయిన కనుబుద్ధి దేవా తండ్రి శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య మంగళవారం కే.లక్ష్మీపురం గ్రామంలో క్షతగాత్రుడు శ్రీనివాసరావును పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, అడబాల వెంకటేశ్వరరావు, పరిమి శ్రీనివాసరావు, పూజారి సూర్యచంద్రరావు, వాసిరెడ్డి సాంబశివరావు, కనుబుద్ధి దేవా, కొల్లాపూడి వరుణ్, తదితరులు పాల్గొన్నారు.



# తొలిసారి సొంత ఊరిలో ఓటు హక్కు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



స్వాతంత్ర్యం ఏర్పడిన నాటి నుంచి ప్రజాస్వామ్య ఎన్నికలలో తొలిసారి తమ సొంత ఊరిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు వేపలగడ్డ గ్రామపంచాయతీవాసులు. ఏ ఎన్నికలు జరిగిన తమ గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మొరంపల్లిబంజర గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రానికి వెళ్ళి ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఉండేది. గత ప్రభుత్వంలో నూతనంగా పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీలో వేపలగడ్డ గ్రామపంచాయతీ రూపుదిద్దుకున్న తరువాత పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. తొలిసారి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం తమ సొంత గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 227 పోలింగ్ కేంద్రం వద్ద గ్రామస్తులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 859 మంది ఓటర్లు ఉన్న ఈ గ్రామంలో 687 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 79.98 శాతం పోలింగ్ నమోదైంది. కాగా గ్రామస్తులు తమ సొంత గ్రామంలో ఓటు వినియోగించుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# శ్రీముత్యాలమ్మ వారికి ప్రత్యేక పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం అమ్మవారికి నూతన పట్టువస్త్రాలతో పూలమాలలతో అలంకరించి డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో మంగళవారం అమ్మవారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అద్యక్షుడు చుక్క గణేష్‌రెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నుంచి గూనూరి రమణ సస్పెండ్

*చర్ల, ప్రభాతవార్త :*

భారతీయ జనతా పార్టీ చర్ల మండల కమిటీ నుంచి గూనూరి రమణను సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పార్టీ నుంచి వచ్చే తదుపరి ఆదేశాల మేరకు ఈ సస్పెండ్ అమలులో ఉంటుందని అన్నారు.

# ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ అమానుషం

*భద్రాచలంటౌన్, మే14, ప్రభాతవార్త :*



నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు తమకు రావాల్సిన ఐదు రోజుల భత్యం ఏకరీతిగా ఇవ్వాలని డిమాండ్ చేయగా ... విధుల్లో ఉన్న ఉపాధ్యాయులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అమానుషమని టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మునిగడప రామాచారి అన్నారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. న్యాయంగా తమకు రావాల్సిన వేతన భత్యాలను ఇవ్వాలని అడిగిన వారిపై పోలీసులను ప్రయోగించడం అత్యంత దారుణమని అన్నారు. ఎన్నికల శిక్షణలో విధుల నిర్వహణలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేశారని అన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాల్లో ప్రవేశానికి విద్యార్థుల నుంచి ధరఖాస్తుల ఆహ్వానం

## -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

*భద్రాచలం ప్రభాతవార్త:*



2024-25 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో 8(భద్రాద్రికొత్తగూడెం -07, ఖమ్మం-01) తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో నడపబడుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంనకు సీబీఎస్ఈ సిలబస్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులలో ప్రవేశం పొందుటకు, 2023-24వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన గిరిజన బాలబాలికల నుండి ఈనెల 18వ తేదీ వరకు దరఖాస్తులను కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను పైన చూపిన ఈఎంఆర్ఎస్ విద్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంపిక పదవ తరగతిలో సీజీపీఏ/సీబీఎస్ఈ మెరిట్ మార్కుల ఆధారంగా కౌన్సిలింగ్‌లో తమకు అడ్మిషన్ ఇవ్వబడునని, అట్టి కౌన్సిలింగ్ ఈనెల 22వ తేదీ ఉదయం 9 గంటల నుండి ఈఎంఆర్ఎస్ చర్ల/భద్రాచలం నందు నిర్వహించబడునని ఆయన అన్నారు. కావున గిరిజన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే దరఖాస్తు ఫారాలు సంబంధిత విద్యాలయాలలో లభించునని, ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ వెంకటేశ్వరరాజు, నోడల్ ప్రిన్సిపాల్ పూణెం వీరస్వామి తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి

*మహదేవపూర్(కాటారం), మే 14, ప్రభాతవార్త*

మహదేవపూర్ గ్రామానికి చెందిన దొడ్డిపట్ల మధుకు సంబంధించిన విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే.. తనకున్న రెండు దుక్కిటెఉద్దలను మేతకోసం పంపించగా ఉదయం 9గంటల నుండి 10గంటల సమయంలో ఎడపల్లి శివారులో ఉన్న ట్రాన్స్‌ఫారంకి తగిలి దుక్కిటెద్దు మరణించినట్లు రైతు బోరున విలపిస్తు తెలిపాడు. ఎద్దు విలువ సుమారు రూ.1లక్ష 10వేల వరకు ఉంటుందని, పై అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించే విధంగా కృషి చేయాలని వేడుకున్నాడు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి



దుగ్గొండి, మే 14, ప్రభాతవార్త
ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డా.కిరణ్‌రాజ్, స్టాఫ్‌నర్సు సబిత, ఫార్మసిస్టు రమణ, హెల్త్ అసిస్టెంట్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎంలు భద్రం

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమంతుకే జెండగే

**భువనగిరి ప్రభాతవార్త:** సోమవారం జరిగిన భువనగిరి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోల్ అయిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భువనగిరి పట్టణంలోని ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో భద్రపరచారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోకి వచ్చే ఆలేరు, భువనగిరి, తుంగతుర్తి, నకిరేకల్, ఇబ్రహీంపట్నం, జనగాం, మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను ఆయా నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో కేంద్ర ఎన్నికల కమిషన్ జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రమయుమ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో భద్రపరచడం జరిగిందన్నారు.

## ఇంటర్ ర్యాంకర్‌కు సన్మానం



మధిరరూరల్, మే 14, ప్రభాతవార్త:
ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మూడోర్యాంకు సాధించిన పాగి శశాంక్‌ను మంగళవారం ఘనంగా సన్మానించారు. మాటూరుపేట శ్రీసీతారామాంజనేయ కళాపరిషత్ గౌరవాధ్యక్షుడు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, అధ్యక్ష, కార్యదర్శులు గద్దం సుబ్బారావు, గద్దం శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. మార్కులు, ర్యాంకులే కాకుండా చదువుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, మానవ సంబంధాలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాగి బాలస్వామి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన చావా

ఎర్రుపాలెం, మే 14, ప్రభాతవార్త:



మండల పరిధిలోని సఖినవీడు గ్రామానికి చెందిన ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఈమేరకు మంగళవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగాల కమల్‌రాజ్‌కు తన రాజీనామా లేఖను పంపించారు. ఈ సందర్భంగా చావా మాట్లాడుతూ తన 40ఏళ్ల రాజకీయ జీవితంలో కార్యకర్తలు, నాయకులు అండగా నిలిచారని పేర్కొన్నారు. తనను జడ్పీటీసీ, ఎంపీపీగా గెలిపించిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు కృతజ్ఞతలు తెఇపారు. తాను ఏపార్టీలో చేరడం లేదని స్పష్టం చేశారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## కాంగ్రెస్‌లో చేరిన పల్లపోతు ప్రసాదరావు



మధిరరూరల్, మే 14, ప్రభాతవార్త:
మధిర శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం మాజీ చైర్మన్, సేవసమితి అధ్యక్షుడు పల్లపోతు ప్రసాదరావు సహా 20కుటుంబాల వారు మంగళవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మల్లు నందిని కాంగ్రెస్ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ప్రసాదరావుతోపాటు పబ్బతి రమేష్, జంగాల మురళీ, కేతేపల్లి ఉపేందర్, ఆత్మకూరు చంద్రశేఖర్, కేతేపల్లి సరోజ, సీతారాములు, రాజబ్రహ్మం, రామారావు, లక్ష్మణ్, నవీన్, వంశీ, కార్తీక్, కొత్తూరు రమేష్, ఎండీ.నజీర్, బింగి వసంతకుమార్, సుధాకర్, శ్యాంప్రసాద్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు మిరియాల రమణగుప్తా, కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, దారా బాలరాజు, బొమ్మకంటి హరిబాబు, అనిల్‌కుమార్ నెహ్రూ, పారుపల్లి విజయ్, చెరుకూరి నాగార్జున, తన్నీరు రామకృష్ణ, టీవీ.రెడ్డి, మాగం ప్రసాద్, కోనా నర్సింహారావు, సందీప్, శ్రీనివాసరావు, మైలవరపు చక్రీ పాల్గొన్నారు.

## 20మంది పేదలకు నిత్యావసరాల పంపిణీ



మధిరరూరల్, మే 14, ప్రభాతవార్త:
టీవీఎం వాకర్స్ క్లబ్ సభ్యుడు, ప్రముఖ వ్యాపారవేత్త పుల్లఖండం చంద్రశేఖర్ మానవతా దృక్పథంతో 20మంది పేదలకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. మంగళవారం టీవీఎం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 20మంది పేదలకు నెలకు సరిపడా నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లంకా కొండయ్య, మాధవరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

నర్సింపేట, మే 14, ప్రభాతవార్త
ఇండియా కూటమి బలపర్చిన కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ మోర్త్ కోసం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సారథ్యంలో నిరంతరం శ్రమించిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అనుబంధ సంఘాల నాయకులకు, ప్రజాప్రతినిధులకు, పార్టీ సీనియర్ నాయకులకు, మహిళలకు, విద్యార్థులకు, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఓటరు మహాశయులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు పేరు పేరునా కాంగ్రెస్ పార్టీ పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# అసెంబ్లీ కంటే పార్లమెంట్‌కు తగ్గిన పోలింగ్ శాతం

### - గత ఎన్నికలతో పోలిస్తే మారిన ఓటరు నాడి-మధిర నియోజకవర్గంలో హస్తంతో పోటీపడిన కారు



(మధిరరూరల్-ప్రభాతవార్త):
పార్లమెంట్‌కు జరిగిన పోలింగ్ ప్రక్రియ నేపథ్యంలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని మధిర నియోజకవర్గంలో 81.82శాతం పోలింగ్ నమోదైంది. గత ఏడాది నవంబరు 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల కంటే 8శాతం తగ్గినట్లు సమాచారం. ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్యనే పోటీ కొనసాగింది. ఎప్పటిలాగే మధిర నియోజకవర్గ



పరిధిలో పెద్ద ఎత్తున సామాజిక, ఆర్థిక ప్రలోభ అంశాలపై ఆధాడి అభ్యర్థులకు ఓటర్లు మద్దతు పలకడంతో ఓటింగ్ శాతంపై ప్రభావానికి దోహదపడ్డాయని చెప్పవచ్చు. కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న మధిర నియోజకవర్గంలో 20ఏళ్లగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యంతోపాటు ప్రస్తుతం ఆపార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో ఓటర్లు ఆదిశగానే మొగ్గుచూపినట్లు పోలింగ్ సరళి వెల్లడించింది. ఇదే క్రమంలో గడిచిన పదేళ్ల రాష్ట్రంలో అధికారాన్ని నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కూడా తమ క్యాడర్‌ను క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారానికి ఉపయోగించి తమ బలాన్ని ప్రదర్శించేందుకు కృషిచేసింది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లో ఓటరు సాధారణ ప్రలోభాలు పక్కనపెడితే స్థానికతకు అధికారంకు మధ్య బేరీజు వేసుకుంటూ ఓటింగ్‌లో పాలుపంచుకోవడం కన్పించింది. శాసనసభ ఎన్నికలతో పోలిస్తే పార్టీల మధ్య హోరాహోరీ ప్రచారం, ఎత్తులకుపై ఎత్తులు ఓటరును ప్రభావితం చేసే అంశాలు అత్యంత సాధారణంగా కొనసాగిన పరిస్థితుల్లో ఆశాజీవైన మనిషి(ఓటరు) తమను ఆపార్టీ వాళ్ల కలిశారు... ఈపార్టీ వాళ్ల కలిసే వరకు వేచ చూద్దాం అన్న ధోరణిలో పోలింగ్ బూతులకు వచ్చేందుకు కొంత సంశయం చెందిన పరిస్థితులు కన్పించాయి. రాజకీయ పార్టీల నాయకులు కూడా ఈ విషయంలో మొఖం చాటువేసుకున్న పరిస్థితులు అనేక గ్రామాల్లో కన్పించింది. ప్రలోభాల ప్రభావం లేకపోవడంతో పారదర్శకమైన ఓటింగ్ దిశగా మధిర సెగ్మెంట్లో ఓటర్లు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి ఎంపికలో తమదైన నిర్ణయాన్ని వెల్లడించారని చెప్పవచ్చు.

హస్తం పార్టీ అధికార హోదాతో ఆధిపత్యాన్ని కొనసాగించగా, కారు పార్టీ అభ్యర్థి స్థానికతతోపాటు గత తమ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి అంశాలను, కొంత సామాజికతను బలంగా చేసుకొని పోటీపడింది. పోటీలో ఉన్న మరో జాతీయ పార్టీ(బీజేపీ) ఎప్పటిలాగే ఉనికిని చాటుకునే దిశగా ఓటరు మదిని దోచుకున్నదని చెప్పవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న సీక్రెట్ బ్యాలెట్) తన నిజాయితీని ఓటరికి అప్పగించి ఓటర్ మదిలో ఉన్న అభిప్రాయాన్ని నమోదు చేసుకుంది. గత నవంబరు 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మధిర ఎమ్మెల్యేగా గెలిచిన ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 35452ఓట్ల మెజార్టీ సాధించగా ప్రస్తుతం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం తగ్గడంతోపాటు భిన్నసమీకరణాల నేపథ్యంలో మధిర నియోజకవర్గ ప్రజలు ఏమేరకు అభ్యర్థుల భవితవ్యానికి మద్దతుగా నిలిచారనేది జూన్ 4వతేదీన తేలనుంది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# నియోజకవర్గంలో ఆర్ఆర్ఆర్ అత్యంత మెజార్టీ సాధిస్తారు

## - కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతీ ఒక్కరికీ రుణపడి ఉంటాం- జెడ్పీ చైర్మన్ కంచర్ల



చుంచుపల్లి/కొత్తగూడెం, - ప్రభాతవార్త: కొత్తగూడెం నియోజకవర్గంలో రామసహాయం రఘురామిరెడ్డి అత్యంత మెజార్టీ సాధిస్తారని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. స్థానిక విద్యానగర్‌లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భారతదేశ దశదిశను మార్చేందుకు ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకున్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసిన రామసహాయం రఘురామిరెడ్డిని గెలిపించేందుకు నియోజకవర్గంలో ఓటు వేసిన ప్రజానీకానికి రుణపడి ఉంటామన్నారు. ఇందుకోసం రాత్రిబంవళ్లు నిద్రాహారాలు మాని కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానుల, కార్యకర్తల సేవలు మరువలేనివని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు మండుటెండను సైతం లెక్కచేయకుండా పోలింగ్‌లో పాల్గొన్నారంటే బీఆర్ఎస్, బీజేపీలపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని అన్నారు. గెలుపు కళ్లముందే కనబడుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా చరిత్రలోనే ఎవరూ ఊహించనంత మెజార్టీతో ఆర్ఆర్ఆర్ గెలువబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయడం జరిగిందని అన్నారు. వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోనేరు సత్యనారాయణ, ఖమ్మంపార్లమెంట్ కో ఆర్డినేటర్ నాగ సీతారాములు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవీ ప్రసన్న, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, చింతలపూడి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ మసూద్, టీజేఎస్ శివప్రసాద్, గొల్లపల్లి దయానంద్, ఆంతోటి పాల్, చీకటి కార్తీక్, పాల సత్యనారాయణ రెడ్డి, బాల్రప్రసాద్, రాము సుందర్‌లాల్ కోరీ, వెంకటేష్, కనకరాజు, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా 82.69 శాతం పోలింగ్ నమోదు

## - పోలింగ్ నమోదులో అధికారుల పాత్ర అమోఘం- ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన ఎన్నికల అధికారులు





చంద్రుగొండ, మే 14 - ప్రభాతవార్త: చంద్రుగొండ మండల వ్యాప్తంగా 82.69 శాతం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నమోదైంది. మండలంలో 26 పోలింగ్ బూత్‌లలో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించిన పోలింగ్ శాంతియుత వాతావరణంలో ముగియడంతో అధికారులతో పాటు గ్రామస్తులు రాజకీయ నాయకులు ఊపిరి పీల్చుకున్నారు. దీంతో ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో కీలకపాత్ర పోషించిన ఓటర్లకు, గ్రామస్తులకు, ఎన్నికల సిబ్బందికి, ఎన్నికల అధికారులు తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్, ఎస్సై మాచినేని రవి, సెక్టోరియల్ అధికారులు సాయికృష్ణ, అక్బర్ బాబా, ఎల్. ప్రసన్న, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల వ్యాప్తంగా నమోదైన పోలింగ్.. సీతాయిగూడెంలో (35) 92.13 శాతం, మహ్మద్‌నగర్‌లో (36) 85.04 శాతం, తిప్పనపల్లిలో (37) 81.17 శాతం, తిప్పనపల్లి (38)లో 80.56, తుంగారంలో (39)లో 85.46 శాతం తుంగారం (40)లో 88.47 శాతం, రేపల్లెవాడ (41)లో 84.89 శాతం, మంగయ్యబంజర (42)లో 86.30 శాతం, పోకలగూడెం (46)లో 78.23 శాతం, సామ్యతండాలో (47) 84.41 శాతం, బాల్యతండాలో (48)లో 84.70, రావికంపాడు (49)లో 86.93 శాతం, రావికంపాడు (50)లో 88.77 శాతం, గుర్రంగూడెం (51)లో 85.87 శాతం, బెండాలపాడు (52)లో 85.74 శాతం, చంద్రుగొండ (53)లో 72.40 శాతం, చంద్రుగొండ (54)లో 75.15 శాతం, చంద్రుగొండ (55)లో 74.51 శాతం, అయ్యన్నపాలెం (56)లో 76.42 శాతం, అయ్యన్నపాలెం (57)లో 82.31 శాతం, అయ్యన్నపాలెం (58)లో 72.26 శాతం, దామరచర్ల (59)లో 85.11 శాతం, మద్దుకూరు (60)లో 86.74 శాతం, మద్దుకూరు (61)లో 86.53 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికగా సీతాయిగూడెంలో 92.13 శాతం, అత్యల్పంగా అయ్యన్నపాలెంలో 72.26 శాతం నమోదైంది.

# ఉచిత ఫిజియో థెరపి క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా సమ్మిళిత విద్యా కో ఆర్డినేటర్ సైదులు



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 14 - ప్రభాతవార్త: వేసవిలో నిర్వహించే ఉచిత ఫిజియో థెరపీ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సమ్మిళిత విద్యా కో ఆర్డినేటర్ ఎస్‌కే సైదులు అన్నారు. సుజాతనగర్ మండల కేంద్రంలోని సుజాతనగర్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా ఆయన సందర్శించారు. దివ్యాంగుల కోసం ప్రతీ వారం మండల కేంద్రంలో ఫిజియో థెరపీ సేవలను ఉచితంగా అందజేస్తామని, ఈ సదుపాయాలను 18 సంవత్సరాల్లోపు దివ్యాంగ పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అక్కడ జరుగుతున్న ఫిజియో థెరపీ క్యాంపుకు వచ్చిన దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారికున్న సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఫిజియో థెరపీ క్యాంపుకు వచ్చే సెరిబ్రల్ పల్సీ పిల్లవానికి నడవటానికి రోలేటర్ ఇప్పించమని కోరగా వెంటనే స్పందించిన కో ఆర్డినేటర్ రెండు రోజుల్లో ఇచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఫిజియో థెరపీ క్యాంపుకు రాని పిల్లల తల్లిదండ్రులతో ఫోన్ ద్వారా స్వయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సమ్మిళిత విద్యా ఉపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, బేబీ, ఫిజియో థెరపిస్టు జే.జ్యోతి పాల్గొన్నారు.

# టీచర్లపై లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తున్నాం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 14 - ప్రభాతవార్త: టీచర్లపై లాఠీచార్జిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, బే షరతుగా ఉపాధ్యాయ లోకానికి ఆర్డీవో, పోలీసులు క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ, విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రాణాలు సైతం లెక్క చేయకుండా అనేక మంది ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా ఎంతో కష్టపడి పనిచేస్తుంటే వారికి రావాల్సిన గౌరవ వేతనం కూడా అక్కడ స్థానిక ఆర్డీవో చాలా దారుణంగా సగానికి సగం డబ్బులునొక్కేసి సగం డబ్బులు ఇవ్వడాన్ని నిరసిస్తూ టీచర్లు ఆందోళనలు చేస్తే వారిపై అమానుషంగా లాఠీచార్జి చేయడం ఇది యావత్ ఉపాధ్యాయ లోకానికి విద్యార్థులకు, యావత్ సమసమాజానికి సిగ్గు చేటు అని అన్నారు. ఇలా డబ్బుల కోసం కక్కుర్తి పడి టీచర్లను అవమానపర్చడం చాలా అన్యాయమని, వెంటనే ఆర్డీవోను సస్పెండ్ చేయాలని అన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో పనిచేసిన వారందరికీ గౌరవ వేతనం సమానంగా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి





చుంచుపల్లి, మే 14 - ప్రభాతవార్త: మండలంలోని బాబుక్యాంప్ రామాలయం గుడిలో శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర సగర సంఘం నాయకులు మాట్లాడుతూ... సగరులు అందరూ ఐక్యంగా ఉంటే వారికి రావాల్సిన హక్కులను పొందాలని అన్నారు. భగీరథ మహర్షి కఠోరమైనటువంటి దీక్ష చేసి ఆకాశం నుంచి గంగను భూమికి తీసుకొచ్చిన మహర్షి అన్నారు. సగర ఉప కులస్తులకు ఆరాధ్య దైవం భగీరథుడు చారి పేరుపై తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని అన్నారు. భగీరథుడు భువికి గంగను తీసుకొచ్చిన మహాముని అని, హిందూ సాహిత్యంలో ఇక్ష్వాకు రాజవంశానికి చెందిన పురాణ రాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీత, విద్యాసాగర్, మల్లేష్, బిక్షపతి, గుంటి కుమారస్వామి, గుంటి శ్రీనివాస్, కృష్ణ, రాజయ్య, నవీన్, ప్రభాకర్, ఈశ్వర్, శ్రీకర్, దేవేందర్, రాజు పాల్గొన్నారు.

# బీజేపీని ఆదరించిన జిల్లా ఓటర్లకు ధన్యవాదాలు తెలిపిన రంగాకిరణ్



కొత్తగూడెం, మే 14 - ప్రభాతవార్త: రెండు పార్లమెంట్ నియోజకవర్గాలైన ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు, అభిమానులకు భారతీయ జనతా పార్టీ నాయకులకు, పార్లమెంట్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలవగల అవకాశాలు లభించిన అందరికీ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే భారతీయ జనతా పార్టీకి అత్యధిక సీట్లు వస్తాయని, అనేక సర్వేలు తెలుపుతున్నాయని, ఇంతటి అభిమానాలు చూపిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కూడా ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధ్యాయులపై లాఠీఛార్జి అమానుషం

## - తీవ్రంగా ఖండించిన పీఆర్‌టీయూ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 14 - ప్రభాతవార్త: కేంద్ర ఎన్నికల కమీషన్ ఉత్తర్వులు జీవో నంబర్ 596 తేదీ 11.5.2024 ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగులకు రావాల్సిన రెమ్యునరేషన్ అడిగిన ఉద్యోగులపై లాఠీఛార్జి చేయడం సరైంది కాదని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వరరావు, రవిలు ఖండించారు. లాఠీఛార్జి చేసిన అధికారులపై, పోలీసులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగులకు రావాల్సిన రెమ్యునరేషన్ ఉత్తర్వులకు అనుగుణంగా మిగతా జిల్లా వారు చెల్లించిన విధంగా చెల్లించాలని, అధికారులు చెల్లించకుండా అమానుషంగా దాడి చేయడం ఏంటని ప్రశ్నించారు. అధికారుల తీరు సరైంది కాదని, అందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## అడవుల సంరక్షణ అందరి బాధ్యత

### -ఎన్ఎఫ్ఎం ప్లాంటేషన్‌ను సందర్శించిన కన్జర్వేటర్



అశ్వాపురం,మే14,ప్రభాతవార్త.

అడవుల సంరక్షణ అందరి బాధ్యతని అశ్వాపురం రేంజ్‌పరిధిలో అడవులకు పూర్వవైభవం తెచ్చేందుకు అంతా సమిష్టిగా కృషి చేయాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ కన్జర్వేటర్ భీమా నాయక్ అన్నారు.



అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం పరిధిలోని తుమ్మలచెరువు బీట్‌లో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో గత మూడుసంవత్సరాలుగా చేపడుతున్న (ఎన్ఎఫ్ఎం)నాచురల్ ఫారెస్ట్ మెయింటెనెన్స్ ప్లాంటేషన్‌ను మంగళవారం ఆయన జిల్లా ఫారెస్ట్ అధికారి కృష్ణ గౌడ్ మరియు వైల్డ్ లైఫ్ పాల్వంచ డివిజన్ అధికారి బాబుతో కలిసి సందర్శించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రేంజ్‌పరిధిలోని అడవిలో ఇంకుడుగుంతలు తవ్వుతున్న కూలీలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ తుమ్మలచెరువు బీట్ ఆఫీసర్ రమేష్ పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## యువ ఓటర్లందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారు

పాల్వంచ టౌన్, మే 14 - ప్రభాతవార్త:



కొత్తగా ఓటుహక్కు పొందిన యువ ఓటర్లందరూ కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని, వారంతా కాంగ్రెస్‌కే ఓటు వేశారని ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు ముక్తేవి గిరీష్ అన్నారు. సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకే ఓట్లు పడ్డాయని అన్నారు. ప్రజల నాడి అర్ధమైందని, పోలింగ్ సరళిని బట్టి ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ రామసహాయం రఘురామిరెడ్డి విజయం సాధించబోతున్నారని జోష్యం చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను అన్ని కాలేజీల్లో తిరిగి యువ ఓటర్లను కలుసుకొని చైతన్యవంతులను చేయడం జరిగిందని అన్నారు.

## ఈసారి రాష్ట్రంలో బీజేపీ గెలవడం ఖాయం

### - బీజేపీ అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు

పాల్వంచ టౌన్, మే 14 - ప్రభాతవార్త:




సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళిని బట్టి ఈసారి రాష్ట్రంలో బీజేపీ పార్టీ అభ్యర్థులు గెలవడం ఖాయమని, మూడోసారి మోదీ ప్రధానమంత్రిగా హ్యాట్రిక్ కొట్టబోతున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బీజేపీ పార్టీపై, ప్రధాని మోదీపై ఉన్న నమ్మకంతో ప్రజలంతా కమలం గుర్తుకు ఓట్లు వేశారని, జిల్లాలో తాండ్ర వినోదరావుకు అత్యధిక మెజార్టీ వస్తుందని అన్నారు. బీజేపీ పార్టీకి ఓట్లు వేసిన అందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రముగ్ధులను చేసిన శ్రీస్వామి వారి పట్టాభిషేకం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

బుధవారం పుష్యమి నక్షత్రంను పురస్కరించుకుని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలోని బేడా మండలంలో శ్రీస్వామికి నిత్యకళ్యాణం అనంతరం పట్టాభిషేకం జరిగింది. ఈ



సందర్భంగా శ్రీరామచంద్రస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పట్టాభిషేక మహోత్సవాన్ని అర్చకస్వాములు వైభవంగా నిర్వహించారు. అనేకమంది భక్తులు ఈ ఉత్సవాన్ని తిలకించి పునీతులయ్యారు.

## బలరాంనాయక్ గెలుపు ఖాయం

నెల్లికుదురు,మే 14, ప్రభాతవార్త

మహబూబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ భారీ మేజారితో గెలువడం ఖాయమని,దానికి నిదర్శనం ఆదివారం జరిగిన పోలింగ్ అనంతరం ప్రజలు కాంగ్రెస్‌కే మద్దతు తెలిపినట్లు బహిరంగానే చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసంపట్ల సంతృప్తం వ్యక్తం చేస్తున్నట్లు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.సోమవారం విలేకరులతో మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మానిపెస్టోను అమలు చేయడాన్ని ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు.త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో పంటరుణమాఫీ,మహిళలకు ఆర్థిక చేయూత,ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా తయారైందన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## పార్లమెంట్ ఎన్నికల్లో రఘురాంరెడ్డి గెలుపు నల్లేరుపై నడకే

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచ, మే 14 - ప్రభాతవార్త:



ఖమ్మం పార్లమెంట్‌కు సోమవారం జరిగిన ఎన్నికల్లో మిత్రపక్షాలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి గెలుపు నల్లేరుపై నడకేనని, తెలంగాణ రాష్ట్రంలోనే అధిక మెజార్టీతో విజయం సాధించనున్నారని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, ఉచిత విద్యుత్, సబిసిడీ, గ్యాస్, రైతుబంధు త్వరలో ఇవ్వనున్న రుణమాఫీ పథకాల పట్ల ప్రజలందరూ ఆకర్షితులై ఈ ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టనున్నారన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి మెజార్టీ సీట్లు సాధిస్తాయని సర్వేలు తెలుపుతున్నాయన్నారు. అఖిల భారత కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలు, మిత్రపక్షాలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల అవిశ్రాంతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు శ్రమించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఎన్నికలు సజావుగా సాగలేనందుకు కృషి చేసిన ప్రభుత్వ అధికారులకు పోలీస్‌శాఖ వారికి కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది

### - జిల్లా కాంగ్రెస్ నాయకుడు తూము చౌదరి

కొత్తగూడెం అర్బన్, మే 14 - ప్రభాతవార్త:



ప్రజలకు ఎవరు వస్తే మేలు జరుగుతుందో బాగా తెలుసునని, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పునరావృతం అవుతాయని జిల్లా కాంగ్రెస్ నాయకుడు తూము చౌదరి అన్నారు. సోమవారం జరిగిన ఓటింగ్‌లో అత్యధిక మెజార్టీతో రామసహాయం రఘురామిరెడ్డి గెలవడం ఖాయమని అన్నారు. ఖచ్చితంగా ఆయన పార్లమెంట్‌లో అడుగుపెడతారని, జిల్లాకు మరింత నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తారని, ఓట్లు వేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఓట్లు వేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు

లక్ష్మీదేవిపల్లి, మే 14 - ప్రభాతవార్త:



మండల ప్రజలందరూ చైతన్యవంతులై పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని సీనియర్ ఎంపీటీసీ, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు కొల్లు పద్మ అన్నారు. ఓటింగ్‌లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఖచ్చితంగా బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని, మూడోసారి ఎంపీగా నామా నాగేశ్వరరావు తెలంగాణ వాణిని పార్లమెంట్‌లో వినిపించి జిల్లాను మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు.

# ఓట్ల వేటలో నామ సెల్ఫ్ గోల్?

## చివరి 48గంటల్లో చతికిలపడ్డ బీఆర్ఎస్

- కాంగ్రెస్ గెలుపు ఖాయమంటున్న రాజకీయ పరిశీలకులు
- నామ పేరు ప్రకటించినా ప్రజల్లోకి వెళ్లని బీఆర్ఎస్ అభ్యర్థి
- 4 లక్షల ఓట్లున్న ఖమ్మం, కొత్తగూడెంపై పట్టుకోల్పోయిన బీఆర్ఎస్
- పోలింగ్ రోజు కనిపించని కేసీఆర్ పర్యటనకు వచ్చిన జోష్

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

ఓట్ల వేటలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు సెల్ఫ్ గోల్ అయ్యారా...? పూలమ్మిన చోటే కట్టెలమ్మే పరిస్థితి వస్తుందని బీఆర్ఎస్ అంతర్మథనం చెందుతోందా...? 2019 ఎన్నికల్లో 1లక్షా 68వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందిన ఎంపీ నామ నాగేశ్వరరావు ఈ సారి అత్యంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారా...? అనే చర్చ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ప్రధానంగా నామ కారు స్టీరింగ్‌ను వదిలేసి ఎన్నికలకు 48గంటలు ముందే చేతులెత్తేసారు. మూడు నెలల ముందే స్వయంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తమ అభ్యర్థిగా ఖమ్మం నుండి తాజా ఎంపీ నామ నాగేశ్వరరావు మళ్లీ బరిలో నిలిచి గెలుస్తారని సగర్వంగా ప్రకటించారు. దీంతో దాదాపు 90రోజుల పాటు ప్రజలను కలిసి, ప్రజల్లోకి వెళ్లి బీఆర్ఎస్‌ను గెలుపు ఖాయం చేసుకోవాల్సిన ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విచిత్రంగా ప్రజాక్షేత్రానికి దూరమై పోయారు రకరకాల కారణాలు చూపి ఎన్నికల ప్రచార సమయాన్ని వృధా చేశారు. నామ అభ్యర్థిత్వాన్ని అధిష్ఠానం ప్రకటించినప్పటికీ ఆయన కనీస స్పందన లేకపోవడంతో పార్టీ మారుతున్నారనే ప్రచారం కూడా బలంగా వినిపించింది. వీటన్నింటికీ నామతో పాటు ఆయన అనుచరగణం వ్యవహరించిన తీరే కారణమైందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఒక పక్క ఎంపీ అభ్యర్థిగా నామ తన ప్రచారంలో ఉండగానే ఖమ్మం మేయర్ నీరజ, పలువురు కార్పోరేటర్లు, పల్లెల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు తదితర ముఖ్య నేతలు పార్టీ మారుతున్నా వారిని నిలువరించడంలో ఘోరమైన వైఫల్యం చెందారన్న అపవాదును మూటగట్టుకున్నారు. వీటన్నింటి ఫలితంగా ప్రజలు నామకు ఈ సారి వ్యతిరేక తీర్పును ఇవ్వనున్నారా...? అంటే పార్లమెంటు వ్యాప్తంగా అవుననే సమాధానం వస్తోంది. ఇందులో ప్రధానంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఓట్ల వేటలో వెనుకబడిపోయారనే చర్చ బలంగా వినిపిస్తోంది. ఇందుకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తోన్న ప్రత్యేక కథనం....

**- గెలిచే అవకాశం ఉన్నా.... బీఆర్ఎస్ సెల్ఫ్ గోల్....?-**




వాస్తవానికి ఖమ్మం పార్లమెంటు బరిలో గెలిచి గత ఆసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవాన్ని తిప్పి కొట్టాల్సిన బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో మరో పరాజయం మూటగట్టునోనుందా అని బీఆర్ఎస్ కార్యకర్తలు అంతర్మథనం చెందుతున్నారు. మూడు నెలల ముందే బీఆర్ఎస్ అభ్యర్థిగా అదిష్టానం ప్రకటించినా బీఆర్ఎస్ ఆ దిశగా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేక చతికిలపడిపోయింది. కానీ నామినేషన్ల చివరి రోజున పోలింగ్ తేదికి కేవలం 15రోజుల వ్యవధిలో సీటు దక్కించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి అనూహ్యంగా ప్రజల్లోకి చొచ్చుకెళ్లి పార్టీ శ్రేణులను ఐక్యం చేసినా బీఆర్ఎస్ ఆ దిశగా అడుగులు వేయడంలో ఘోరంగా విఫలం చెందిందని సగటు కార్యకర్త మండిపడుతున్నాడు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, కొత్తగూడెం మున్సిపాలిటీ ఎంతో కీలకమైంది. ఈ రెండు పట్టణాల్లో 4లక్షల మంది ఓటర్లున్నారు. కొత్తగూడెంలోని కోల్‌బెల్ట్ ఏరియాలో బీఆర్ఎస్‌కు రాజకీయ పునాది ఉంది. ఈ రెండు పట్టణాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు తప్ప ఓటర్లను కలిసే పని చేయలేదు. పోలింగ్ రోజు ఈ రెండు పట్టణాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు నిరుత్సాహంగా కనిపించారు. దీంతో ఖమ్మం, కొత్తగూడెం పట్టణాల్లో బీఆర్ఎస్ బాగా పట్టు కోల్పోయిందన్న భావన వినిపిస్తోంది. ఈ రెండు పట్టణాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు వ్యతిరేక తీర్పును ఇవ్వనున్నారా...? అంటే అవుననే అంటున్నారు రాజకీయ పరిశీలకులు. తెలంగాణ రాష్ట్రం సాధించడంలో అత్యంత కీలకపాత్ర పోషించిన బీఆర్ఎస్‌ను పదేండ్లపాటు ప్రజలు ఆదరించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలోనూ కొత్త పుంతలు తొక్కించి కానీ అనూహ్యంగా 2023 డిసెంబర్‌లో జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో బీఆర్ఎస్ ఓటమి చెందింది. ఓటమి షాక్ నుండి బయటపడేందుకు పార్లమెంట్ ఎన్నికల్లో తప్పని సరిగా గెలిచి నిలవాల్సిన చోట బీఆర్ఎస్ ఆజాపజాలు కానున్నట్టు పలువురు అంచనా వేస్తున్నారు. దీనంతటికీ బీఆర్ఎస్ సమన్వయ లోపమే కారణమనే కార్యకర్తలు మండిపడుతున్నారు.

**- టికెట్ ప్రకటించినా నెలరోజులు దూరం -**

ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నామ నాగేశ్వరరావు పేరు ప్రకటించారు. కానీ ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘోర పరాజయం చెందిన బీఆర్ఎస్ ఎంపీ ఎన్నికల్లోనూ ఓటమి చెందే వీలుందని పసిగట్టిన నామ నాగేశ్వరరావు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా తాను పోటీ చేయబోనని అదిష్టానానికి తెగేసి చెప్పినట్టు చర్చ జరిగిన విషయం తెలిసిందే. ఏమైందో ఏమో కానీ దాదాపు నెలరోజుల వరకు సిట్టింగ్ ఎంపీగా ఉన్న నామ ఉమ్మడి ఖమ్మం జిల్లా వైపు కన్నెత్తి చూడలేదు. ఆ సమయంలో నామ కాంగ్రెస్‌లోకి, బీజేపీలోకి వెళ్తున్నారని, ఢిల్లీ స్థాయిలో ఆయా పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నారనే వార్తలు పుకార్లు షికార్లు చేశాయి. మళ్లీ ట్విస్ట్ ఇస్తూ సరిగ్గా నెలన్నర కిందట బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పాలేరులో రైతులకు మద్దతుగా తన పర్యటనను ఖరారు చేసుకున్నారు. నాటి నుండి ప్రచారంలో పాల్గొన్న అప్పటికే పుణ్యకాలం గడిచిపోయింది. ఐదు నెలల్లోనే రుణమాఫీ, కరెంట్ కోతలకు పంటలు ఎండిపోయి ఆందోళనలో ఉన్న రైతులకు మద్దతుగా ఉండి కాంగ్రెస్‌పై వ్యతిరేకతను క్యాష్ చేసుకోవాల్సిన బీఆర్ఎస్ ఆ దిశగా ఘోరంగా విఫలమైందని చెప్పుకోవచ్చు. అందుకే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ కాంగ్రెస్‌నే ఆదరించే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. అంతేకాదు ముగ్గురు మంత్రులు పదికి పదిస్థానాల్లో ఎమ్మెల్యేలు ఉన్న కాంగ్రెస్ విజయాన్ని కాంగ్రెస్ నమోదు చేసే వీలుందన్న చర్చ బలంగా వినిపిస్తోంది. 2018 శాసనసభ ఎన్నికల్లోనూ నాడు టీడీపీ ఎమెల్యే అభ్యర్థిగా ఉన్న నామ నాటి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న పువ్వాడ అజయ్‌పై ఓటమి చెందడం కూడా సరిగ్గా ఇలాగే ఎన్నికలకు వారం రోజుల ముందు వరకు గెలిచే అభ్యర్థిగా పేరున్న నామ అనూహ్యంగా ఓట్ల వేటలో వెనుకబడిపోయారు. మూడు రోజుల ముందు కార్యకర్తలకు కనిపించకుండా మొఖం చాటేసి పరాజయాన్ని కొని తెచ్చుకున్నాడని కార్యకర్తలు విమర్శలు చేస్తున్నారు.

**- ఎంపీ క్యాంపు కార్యాలయంలో విచిత్ర వైఖరి - బూతుల్లో ఏజెంట్ల నిర్లక్ష్యత -**

ప్రధానంగా పార్లమెంట్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లలో నిరుత్సాహం కనిపించింది. వైరా, అశ్వారావుపేట, మధిర, కొత్తగూడెం లాంటి ప్రాంతాల్లో ఏజెంట్లు మొక్కుబడిగా పనిచేశారు. ఏజెంట్లను అనుసందానించి ఎప్పటికప్పుడు వారి సమస్యలను పరిష్కరించే నాధుడు కరవువడంతో ఈ పరిస్థితి నెలకొందని పార్టీ వర్గాలు బావిస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల వేళ క్యాంపు కార్యాలయాల్లో ముఖ్యమైన బాధ్యులను పెట్టి కార్యకర్తలు, జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు, జెడ్పిటీసిలు, ఎంపీపీలు, కౌన్సిలర్‌లు, కార్పొరేటర్ల లాంటి ముఖ్య నేతలకు ముఖ్యంగా మీడియా ప్రతినిధులకు అనుసందానంగా ఉండాల్సిన క్యాంపు కార్యాలయం తూతూ మంత్రంగా నిర్వహిస్తూ సరైన సమాధానం, సమాచారం అందించడంలోనూ విచిత్ర వైఖరి నెలకొందన్న చర్చ జరుగుతోంది. అప్పుడప్పుడు మేడలాంటి ఒక వ్యక్తిని ఆఫీసులో పెట్టి ఎన్నికల క్రతువు ముగిసేంత వరకూ సత్సంబంధాలు కొరవడేలా చేశారన్న అపవాదును మూటగట్టుకున్నారు. నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల నుంచి ఎంపీ కార్యాలయానికి వచ్చిన క్యాడర్‌కు కనీసం పలకరించే నాధులే కరువయ్యారనే విమర్శలు ఉన్నాయి. ఎవరికి వారు ఆఫీసులో ఆశీస్సులై ఉండి కూడా కార్యకర్తలు సమస్యలను వివరించే ప్రయత్నం చేయగా ఈ అంశం తమకు సంబంధం లేదని నామ తోటే చర్చించాలని తప్పుకునేవారు. నామ గాని ఎన్నికల బాధ్యులుగా బాద్యతల్లో ఉన్న ముఖ్యుల నుంచి కూడా సమాధానం కరువైందని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. ప్రధానంగా వైరా, మధిర, అశ్వారావుపేట, నియోజకవర్గాల నుంచి క్యాంప్ కార్యాలయానికి వచ్చిన కార్యకర్తలు రిక్తహస్తాలు చూపడంతో మనో వేదనకు గురయ్యారు. ఏది ఏమైనా ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా నామ తన స్థాయిలో సత్తా చాటలేకపోయారని ఉమ్మడి జిల్లాలో చర్చ బలంగా వినిపిస్తోంది.

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు ఎదురు దెబ్బ

-వరుస లొంగుబాట్లతో సతమతం
-బీజాపూర్ జిల్లాలో 30 మంది మావోయిస్టులు లొంగుబాటు
-9 మందిపై రూ.39లక్షల రివార్డు
-వివరాలు వెల్లడించిన డీఐజీ ఎస్కే మిత్ర,, ఎస్పీ జితేంద్రయాదవ్



చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టులు క్రమక్రమంగా ఉనికి కోల్పోతున్నారా ..? అంటే అవుననే సమాధానం వస్తుంది. ఇటీవల వరుస ఎన్‌కౌంటర్‌లు లొంగుబాట్లతో మావోయిస్టుల ఉద్యమం డైలమాలో పడింది. గడిచిన రెండు నెలల వ్యవధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటి వరకు సుమారు 100 మంది మావోయిస్టులు మృతిచెందగా ... బీజాపూర్ జిల్లాలోని 180 మందిని అరెస్టు చేయగా ... సైదు నెలల కాలంలో 76 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం పోలీసులు చేపట్టిన లోన్‌వర్రట్ (ఇంటికి రండి) మావోయిస్టుల నిర్మూలన కార్యక్రమాలు సఫలీకృతం అవుతున్నాయి. అందులో భాగంగా బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట మంగళవారం 30 మంది మావోయిస్టులు లొంగిపోయారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఐజీ ఎస్కే మిత్ర, ఎస్పీ జితేందర్‌యాదవ్ ఈ లొంగుబాట్లకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. లొంగిపోయిన వారిలో మిట్కీ కాకేమ్ అలియాస్ సరిత రూ.8లక్షలు, మూరి ముహందా అలియాస్ మంకీ, ప్లాటూన్ నెంబర్ 32, రివార్డు రూ.8లక్షలు, వెట్టి రజిత అలియాస్ రామే పాటి మూడ, ప్లాటూన్ నెంబర్ 4 సభ్యురాలు రూ.5లక్షల రివార్డు, కోవాసి దేవే ప్లాటూన్ నెంబర్ 32 సభ్యుడు, రివార్డు రూ.5లక్షలు, పదం శ్రీను అలియాస్ చిన్న, బెటాలియన్ 1 సభ్యుడు, రూ.5లక్షల రివార్డులు, సోది అయితు ఫ్లాటూన్ 32 సభ్యుడు, రూ.5లక్షల రివార్డు, కారం ఐతు దుమ్రి పల్నార్ ఆర్పీసీ జనతన సర్కార్ అధ్యక్షుడు రూ.1 రివార్డు, హేమ్లా మున్నా అలియాస్ చందు, పల్నార్ ఆర్పీసీ జనతన సర్కార్ అధ్యక్షుడు రూ.1 రివార్డు. మిడియం అటు అలియాస్ వర్గేష్, డీఏకేఎంఎస్ అధ్యక్షుడు రూ.1లక్ష రివార్డు, సన్ను కరమ్ ఆర్పీసీసభ్యుడు మిలిషియా ప్లాటూన్ కమాండర్, సన్ను కరం, కరం ఒమన్, సుఖరామ్ కరమ్, మంకు తాటి, పోటం మున్నా అలియాస్ ముఖేష్, హేమ్లా సంతు, హేమ్లా రాహుల్, సుఖ్‌రామ్ అలియాస్ సురేష్, హేమ్లా మోతు, కవాసి మోటు అని వీరు దుమ్రి పల్నార్ ఆర్పీసీ మిలిషియా ప్లాటూన్ సభ్యులు. వీరితో పాటు లొంగిపోయిన వారిలో కొర్సా లక్కు, కుర్సం నందు, కడ్తి సోమ్లు, తాటి సోమ్లు, పదం సంతోష్, హప్కా పండు, లేకం జ్యోతి, కడియం సోను, కొర్సా రాజేష్, పల్లో లఖ్ములు ఉన్నారు. వీరు మావోయిస్టు దళంలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. కాకేం మిట్కీ



అలియాస్ సరిత 1999లో బాల సంఘం పదవిలో సంస్థలో నియమితులై అంచెలంచెలుగా ఎదుగుతూ 2014లో పీఎల్‌జీఏ పార్టీ సభ్యులుగా పనిచేసి ప్రస్తుతం పీపీసీఎం కంపెనీ 02 సభ్యురాలుగా పనిచేస్తూ ఎస్ఎల్ఆర్ రైఫిల్ కలిగి ఉంది. ఈమె 2006లో అద్సమెటలో గుంగులూరు పోలీసు స్టేషన్‌పై జరిగిన కాల్పుల ఘటనలో నిందితురాలుగా ఉంది. 2008వ సంవత్సరంలో పోలీసులపై జరిగిన దాడిలో 11 మంది మృత్యువాత పడ్డారు. ఆ ఘటనతో పాటు కోర్చోలి పోలీసు పార్టీపై దాడి ఘటనలోను, తోడ్కాలో పోలీసు పార్టీపై దాడిలో నిందితురాలిగా ఉందని, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పడేడలో పోలీసు పార్టీలపై కాల్పుల ఘటనలోను ఆమె నిందితురాలు. లొంగిపోయిన 9 మందిలో ప్రధానంగా వెట్టి రజిత, మోరి ముకుంద, కొవాసి దేవే, పదం శ్రీను, అయిత సోది, కరం ఐతు, చందు, పలు ఘటనలో ప్రధాన నిందితులుగా ఉన్నారు. మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జన జీవన స్రవంతిలో కలిసిన వీరికి ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఒక్కొక్కరికి రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ విలేకర్ల సమావేశంలో 222 బెటాలియన్ కమాండర్ వినోద్ మొహరీల్, 168వ బెటాలియన్ కమాండర్ విక్రం సింగ్, 202 కోబ్రా కమాండెంట్ అమిత్‌కుమార్, 210 కోబ్రా కమాండెంట్ అశోక్‌కుమార్, అడిషనల్ సూపరింటెండెంట్ చంద్రకాంత్ గవర్న, భైరంగడ్ పోలీసు స్టేషన్ డీఎస్పీ థరీఫ్‌సోహో, ఆవుపల్లి సబ్ డివిజనల్ పోలీసు అధికారి ధీశ్వర్‌యాదవ్, డీఎస్పీ రాంసింగ్, ఏఎస్పీ సుధీర్‌సర్కార్, తదితరులు ఉన్నారు.

**-ఐఈడీ పేలి ఇద్దరు చిన్నారులు మృతి**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా భైరంగడ్ పోలీసు స్టేషన్ పరిధిలోని బేడంగ గ్రామంలో ఐఈడీ బాబు పేలి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. ఈ ఘటనకు సంబం ధించి వివరాలు ఇలా ఉన్నాయి ... బేడంగ గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు సమీపంలోని ఇంద్రావతి నదికి వెళ్ళి ఆడుకుం టుండగా భద్రత బలగాలను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చిన ఐఈడీ బాంబు పేలి ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. బాంబ్ పేలిన ఘటనను తెలుసు కున్న కుటుంబ సభ్యులు గ్రామ స్తులు అక్కడకు వెళ్ళి పరిశీ లించగా చిన్నా రులు ఇద్దరు విగత జీవిలో పడి ఉన్నారు. దీంతో గ్రామంలో విషాధ ఛాయలు అలు ముకున్నాయి.

# సీబీఎస్ఈ ఫలితాలలో సత్తా చాటిన ఏకలవ్య మోడల్ పాఠశాల విద్యార్థులు

-అభినందించిన ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం ప్రభాతవార్త:

గిరిజన ఏకలవ్య మోడల్ పాఠశాలలో పదవ తరగతి సీబీఎస్ఈ విడుదలైన ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన ఏకలవ్య మోడల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థినీలు ప్రభంజనం సృష్టించారని, వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న విడుదలైన సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాలలో 415 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా 412 మంది ఉత్తీర్ణులైనారని, 8 విద్యాలయాలలో(ఖమ్మం-01, భద్రాద్రి కొత్తగూడెం-07) 06 విద్యాలయాలలో(ఈఎంఆర్ఎన్, గండుగులపల్లి, చర్ల, దుమ్ముగూడెం, ములకలపల్లి, టేకులపల్లి, గుండాల) 100 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన అన్నారు. ఈఎంఆర్ఎస్, సింగరేణి విద్యార్థి భూక్య రామ్ చరణ్-447/500 ఉత్తీర్ణతసాధించారు. అట్టి విద్యాలయాలలో మొదటిసారిగా సీబీఎస్ఈ సిలబస్ నందు పదవ తరగతి ఫలితాలలో విద్యార్థినీలు మంచి మార్కులు సాధించినందుకు గాను, 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యాలయాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బందిని వెంకటేశ్వరరాజు ప్రాంతీమ సమన్వయ అధికారి, ఖమ్మం రీజియన్ ప్రత్యేకంగా అభినందించారు.







# దిగుమతికి.. నిబంధనలివి

- పామాయిల్ అంట్ల కొనుగోళ్లు
- 82లక్షల సీడ్లింగ్స్ ఇంపోర్ట్ చేసుకున్న ఆయిల్‌ఫెడ్
- ఆఫ్‌టైప్ ప్లాంట్స్ కల్లోలానికి కారణాలు వెదకాలి
- ఓ మంత్రి పేరుచెప్పి పబ్బంగడుపుతున్న అధికారి
- ఈ సారికే విలేకరులు బెదిరిపోతున్నారట



అశ్వారావుపేట-ప్రభాతవార్త

తెలంగాణా రాష్ట్రమంతా ఆయిల్‌పాం విస్తరణంటూ., టిఎస్ ఆయిల్‌ఫెడ్ గత ప్రభుత్వ హయాంలో సాగించిన హడావిడి అందరికీ తెలిసిందే. ఆ క్రమంలో పలు దేశాలనుంచి దాదాపు రూ.50కోట్లకు పైగా డబ్బు ఖర్చు చేసి అంట్లు తెప్పించు కున్నారు మన సమాఖ్య అగ్రజులు. ఒక్కసారి ఆ వివరాలను పరిశీలిద్దాం. ఆ తరువాత ఇందులోని మర్మాన్ని చర్చిద్దాం. 2021-2022, 2022-2023 ఆర్ధిక సంవత్సరాల్లో పలు దేశాలనుంచి ఏకంగా 82లక్షల12000 సీడ్‌లింగ్స్‌ని దిగుమతి చేసుకోవడం జరిగింది. 2021-2022 ఫైనాన్షియలియర్‌లో మలేషియానుంచి (ఎఫ్‌జివి) 31లక్షల50వేలు, కోస్టారికా (ఎఎస్‌డి) 9లక్షల92వేలు, ఇండోనేషియా-థాయిల్యాండ్ దేశాల్లో (సిఎంఎలైట్) నుంచి మొదటిది 6లక్షల70వేలు, రెండోది 2లక్షల 50వేలు ఇలా మొత్తం కలిపి ఈ ఆర్థిక సంవత్సరంలో 50లక్షల62వేల సీడ్‌లింగ్స్‌ని ఆర్డర్‌మీద తెప్పించారు. ఇకపోతే 2022-2023 ఆర్థిక సంవత్సరంలో మలేషియా (ఎఫ్‌జివి కంపెనీనుంచి) 3లక్షలు, కోస్టారికా (ఎఎస్‌డి) 13లక్షల 80వేలు, ఇండోనేషియా (సెయిమ్ ఎలైట్) 7లక్షల70వేలు, థాయిల్యాండ్(సెయిమ్‌ఎలైట్)లక్ష, ఇండోనేషియా (ఐఓపిఆర్ఐ) 6లక్షలు, మొత్తం 31లక్షల 50వేలు, అంతా కలిపి 81లక్షల12వేల స్రౌట్స్‌ని దిగుమతి చేసుకున్నారు. ఇందుకుగాను ఒక్కో మొలకకు ఫెడరేషన్ చెల్లించిన ఖర్చు 2018-2019 ఆర్థిక సంవత్సరంలో ప్రీమియం క్వాలిటీకి 0.75యుఎస్‌డాలర్, హైడెనిసిటీకి 0.80 యుఎస్‌డి కాగా 2022-2023 ఆర్థిక సంవత్స రపు కొనుగోళ్ళ నాటికి హైడెనిసిటీ స్రౌట్ ఒక్కంటికి 0.10 యుఎస్‌డి పెరిగి అది 0.90 యుఎస్‌డి అయింది. దీంతో మొత్తంమీద రూ.కోట్ల అదనపు భారం పడింది. పెరుగుదల అనేది సహజ ప్రక్రియే అయినప్పటికీ అందుకు గల రిమార్కులను మాత్రం సమాఖ్య సమాచారహక్కుచట్లం ద్వారా అడిగిన దానికి స్పష్టం చేయలేదు. ఇక్కడ మరో విశేష మున్నది. ఈ 80లక్షల12వేల స్ప్రౌట్స్ కిగానూ మోర్టాలిటీ శాతం (చావులు) మాత్రం 15.80 గా నమోద యింది. డాక్టర్ రాధ ఎండిగా ఉన్న కాలంలో 10శాతం మోర్టాలిటీ ఉంటేనే దాన్ని బాగా తగ్గిం చాలని తపన పడేవారు. సరే అది వేరే విషయం. ఇంతకీ ఇక్కడ చెప్పొచ్చే దేమంటే దాదాపు కోటి అంట్లు విదేశాల నుంచి దిగుమతి చేసుకు న్నప్పు డు విధిగా పాటించా ల్సిన నిబం ధనలేమిటో కూడా తెలుసు కోవాలి. ఆ నేపథ్యంలో మాత్రమే "ఆఫ్‌ప్లాంట్స్ కల్లో లానికి కారణాలు" అన్వేషించే సావ కాశం మనకు చిక్కుతుంది.

**దిగుమతులకు నిబంధనలివి**

మనకంటూ ఒక ఆయిల్‌పాం ఏక్ట్ ఉన్నది. తదనుగుణంగానే కార్యకలాపాలన్నీ జరగాలి. పామాయిల్ సాగు ఆరోగ్యకరంగా లాభసాటిగా సాగాలంటే అందుకు ప్రధానమైంది నాణ్యమైన మొక్కలు. ఇప్పుడు దీనిమీదనే రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం ఆందోళన పడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇబ్బడిముబ్బడిగా "ఆఫ్‌టైప్‌ప్లాంట్స్" పడగవిప్పి బుసలు కొడుతున్నాయి. అనేకమంది హార్టికల్చర్ అధికారులు కూడా ఇదే విషయాన్ని నివేదికల రూపంలో ప్రభుత్వానికి సమర్పించారుకూడా. ఈ నేపథ్యంలో అసలు దిగుమతలనేవి ఎలా చేసుకోవాలో ఒక్కసారి పరిశీలిద్దాం. మొక్కలు నాటడానికి ముందు రెండునుంచి రెండున్నర సంవత్సరాల ప్రక్రియ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. 1). తొలుత ముగ్గురు సభ్యుల క్వారెంటైన్ టీం నర్సరీకి ఎంచుకున్న ప్రాంతాన్ని పరిశీలించి ఫెసిలిటీ సర్టిపికెట్ ఇస్తుంది. దీనికి రెండు నెలల సమయం పడుతుంది. 2). తరువాత ఎక్సిమ్ కమిటీ ఇంపోర్ట్ పర్మిషన్ ఇస్తుంది. కమిటి రెండు నుంచి నాల్గునెలలకు ఒకసారి కూర్చుంటుంది. 3). పర్మిషన్ వచ్చాక "లెటర్‌ఆఫ్‌క్రెడిట్" 10నుంచి 15 రోజుల్లో ఓపెన్ చేయాలి( దీన్ని ఈమధ్య సరళతరం చేశారు). 4). ఎల్‌సి ఓపెన్ అయ్యాక మనకు కావలసిన సీడ్‌లింగ్ రకాన్ని ప్లేస్ చేయాలి. దీనికి ఒక వారం సమయం కేటాయించారు. 5). గింజల సప్లయిర్ మనకు కావాల్సిన రకం మదర్‌ప్లాంట్స్‌ని ఎంచుకుంటారు. ఇందుకు 15రోజుల వ్యవధిని ఇచ్చారు. 6). సెలక్షన్ అయ్యాక పూత 15-25 రోజులనుంచి మొదలవుతుంది. వెంటనే ఆడ మగ పూతని క్రాస్ చేస్తారు. దొరికిన మదర్ ప్లాంట్స్ ఫిమేల్ సంఖ్యని బట్టి ప్రతీ 15రోజులకు ఒక ఆడమొక్క నుంచి 1000-1500 గింజలు సేకరిస్తారు. కాబట్టి దీన్నిబట్టి మనకు అర్థమవ్వాల్సిందేమంటే లక్ష గింజల సేకరణ మొలకెత్తడం ఇదంతా జరగాలంటే 5నుంచి 6 మాసాలు పడుతుంది. 7). ఆ తరువాత ఆదేశపు క్వారెంటైన్ రవాణా, మనదేశపు క్వారెంటైన్ పరీక్ష గరిష్ఠంగా పక్షం రోజులు పడుతుంది. 8). చివరిగా మన నర్సరీలో 12 నుంచి 14మాసాలు పెరగాలి. ఇది ప్రక్రియ. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తున్నదంటే ఈ శాస్త్రీయ నిబంధనలు పాటించకుండా హరీబురీగా దిగుమతులు చేసేసు కునేందుకు వీలులేదని చెప్పడానికే. ఒకవేళ ఈ నిర్ణీత కాలవ్య వధికి విరుద్ధంగా ఇంపోర్ట్‌చేసేసుకుంటే కనుక ఖచ్చితంగా నాణ్య త లోపిస్తుందని చెప్పడానికి మాత్రమే. ఐతే ఏదేశానికి సంబంధించి ఏ తేదీల్లో ఈ 80లక్షల12వేల సీడ్‌లింగ్స్‌కి ఆర్డరిచ్చారు ? వాటిని ఆయా దేశాలు మనకు ఎప్పుడు డెలివరీ ఇచ్చాయి? ఈరెంటి మధ్యన ఉన్న కాలవ్యవధి ఎంత ? అనే ప్రశ్నలకు త్వరలో సమాధానాలు రానున్నాయి. ఆ అంశం ప్రాతిపదికన ఆఫ్‌టైప్‌ప్లాంట్స్ కారణాలను విశ్లేషించే వీలుం టుంది. ఇదిలా ఉంటే జూమ్ మీటింగ్స్‌లో అసలీ విభాగానికే "చెందని" ఓ అధికారి రెచ్చిపోతున్నారట. మొక్కల నాణ్యత విషయంలో ప్రభాతవార్త ఎట్టి పరిస్థితుల్లో ఎప్పటికప్పుడు అలుపెరుగని పోరాటం చేస్తుంది. అందులో సందేహం లేదు. ఓ బడాసార్ వారు బండబూతులే తిడుతున్నారు. ఒక పొగాకు రైతు ప్రముఖునితో ఫోన్‌లో ఆయన తన స్థాయి మరచి అసభ్యపదజాలంతో ఊగిపోయారు. తన చేతుల్లో ఓ మంత్రి ఉన్నారని, తానేది చెబితే అదే జరుగుతుందని, పత్రికలవారిని ఆ మంత్రి పేరుచెప్పి బెదిరిస్తే వార్తలు ఆపేశారంటూ తోటి ఉద్యోగులముందు తన హీరోయిజాన్ని ప్రదర్శించినట్లు తెలిసింది. కాలం ఎప్పుడూ ఒకరికే అనుకూలంగా ఉండదని చరిత్ర చెబుతున్న సత్యం.




## సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

**ఎస్ఐ వెంకటప్పయ్య**

పినపాక, మే 14, ప్రభాతవార్త



ప్రజలు ఎల్లప్పుడు తమ మొబైల్‌లో వచ్చే మోసపూరిత లావాదేవీల, వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్‌కు సంబంధించిన సమాచారం విషయంలో అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏదూళ్ల బయ్యారం సబ్ ఇన్స్‌పెక్టర్ వెంకటప్పయ్య సూచించారు ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డు కూడలిలో మంగళవారం స్థానిక ప్రజలకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సైబర్ నేరాల బారిన పడినపుడు 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలని ఎస్ఐ వెంకటప్పయ్య సూచించారు. మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల ప్రజలకు సైబర్ నేరాలపై సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కల్పించినట్టు తెలిపారు. మొబైల్ ఫోన్‌లకు వచ్చే అనుచిత, అనవసర మెసేజ్ లింక్‌లకు స్పందించకూడదని సూచించారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచిత వ్యక్తులతో పంచుకోవద్దని సూచించారు. అదేవిధంగా ఫోనుల్లో ఓటిపి, ఓఎల్ఎక్స్, పేటిఎం, గుగూల్ పే, ఫోనుపే తదితర యాప్‌లకు సంబంధించి కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఐపిఓ సుచేందర్**

పినపాక, మే 14, ప్రభాతవార్త



తపాలా శాఖ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐపిఓ సుచేందర్ కోరారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన డాక్ కమ్యూనిటీ డెవపల్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఇ.బయ్యారం సబ్ పోస్టు ఆఫీస్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐపిఓ సుచేందర్ మాట్లాడుతూ పోస్టల్ సేవలు, పొదుపు, బీమా సేవలను సద్వినియోగం చేసుకున్న వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఏర్పడుతుందన్నారు. తపాలా శాఖలోని పొదుపు, ఇన్సురెన్సు పథకాల గురించి స్థానిక ప్రజలందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రెండు గిత్తలు, ఒక ఆవు చోరి

మణుగూరు, ప్రభాతవార్త, మే 14 :

మణుగూరు అన్నారం గ్రామంలో మంగళవారం రెండు గిత్తలు, ఒక ఆవును దొంగలు తీసుకెళ్లారు. ఒక ట్రాలీ ఆటోలో దొంగలు ఒక ఆవును, రెండు గిత్తలను ఎక్కించుకుని వెళ్లినట్లు మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు తెలిపారు.

# సజావుగా పోలింగ్ ప్రక్రియ

**-మణుగూరు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**

మణుగూరు, ప్రభాతవార్త, మే 14 :



పినపాక నియోజకవర్గంలో లోక్‌సభ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తతో ప్రత్యేక బస్సులలో అన్ని పోలింగ్ స్టేషన్ల నుండి పోలింగ్ సామాగ్రి తీసుకువచ్చారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా అన్నారు. ఆమె సోమవారం రాత్రి మణుగూరు జెడ్పీ కో ఎడ్యూకేషన్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూంను సందర్శించి పినపాక నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియ ముగియగానే సంబంధించిన పోలింగ్ సామాగ్రి ఎన్నికల సిబ్బంది తీసుకురావడంతో వారి నుండి పోలింగ్ సామాగ్రి, ఈవీఎం మిషన్లు, వీవీ పాట్‌లు తీసుకుని స్ట్రాంగ్ రూమలో భద్రపరిచిన సామాగ్రిని పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని, ఎన్నికలను ప్రశాతంగా నిర్వహించడం చాలా సంతోషమన్నారు. 250 పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల సిబ్బంది, అధికారులు కలిసి కట్టుగా ఉండి పోలింగ్ ప్రక్రియ ప్రశాతమైన వాతావరణంలో జరిగేలా కృషి చేశారని అన్నారు. ఈవీఎం మిషన్లు, వీవీ పాట్‌లు ఇతర సామాగ్రి అన్ని సరిగ్గా ఉన్నాయా లేవా అని సరి చూసుకుని వాటిని జాగ్రత్తగా భద్రపరిచి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక భద్రత నడుమ తీసుకెళ్లి స్ట్రాంగ్ రూంలో చేరవేయాలని అన్నారు. అనంతరం పోలింగ్‌కు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించిన సిబ్బందితోపాటు సెక్టరల్ అధికారులకు, ఎన్నికల సమాగ్రి చేరవేయడానికి పని చేసిన వర్కర్లకు, పోలీసు, సీఆర్‌పీఎఫ్ జవాన్లకు, వైద్య బృంధానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఏడీ అగ్రికల్చర్ బాస్కర్, ఎస్వో సురేష్‌బాబు, ఎసీఎంవో రమణయ్య, డీటీ ఆర్వోఎఫ్ఆర్ శ్రీనివాస్, జెడీఎం హరికృష్ణ, తహసీల్దార్ రాఘవరెడ్డి, నాయాబ్ తహసీల్దార్ ఎలక్షన్ నాగరాజు, టిడి కృష్ణ పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పే స్లిప్‌లు అందజేయాలి

**-మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఇఫ్టూ నాయకులు వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మే 14 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేసే సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెల 7 తేదీ కల్లా వేతనాలు చెల్లింపు, పే స్లిప్‌లు అందజేయాలని కోరుతూ ఏరియా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఎస్వోటూ జీఎం శ్యామ్‌సుందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.నాగేశ్వరరావు, రవి, రాములు, రజాబ్‌అలీ, చందు, శ్రీను, శివకృష్ణ, దాసు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, మే 14 :



మణుగూరు పట్టణంలో మంగళవారం సగర సంఘం ఆధ్వర్యంలో శ్రీభగీరథ మహర్షి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీభగీరథ మహర్షి చిత్రపటానికి సగర సంఘం నాయకులు పూల మాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సగరులందరూ ఐక్యంగా ఉండాలని ప్రభుత్వం నుండి రావాల్సిన హక్కులు సాధించుకునేందుకు పోరాడాలన్నారు. సంఘం బలోపేతానికి సగరులందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కూరిమిళ్ల శంకరయ్య, కుర్మ స్వామి, దొనికన రాజమౌళి, శంకరయ్య, కళావతి, కౌసల్య, మధు, అశోక్, సుప్రిత, శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు

**-మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, మే 14 :

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల నిర్వహణ చేసిన జిల్లా అధికారులకు పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో బీఆర్ఎస్‌ను ఆదరించిన ఓటర్లకు, మహబూబాబాద్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోతు కవిత గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేసిన పార్టీ శ్రేణులకు, నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు, ప్రభాతవార్త, మే 14 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ మణుగూరు బ్రాంచి నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథా) ఐఎఫ్‌టీయూ అనుబంధ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మణుగూరు బ్రాంచి నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా వి.జానయ్య, ఉపాధ్యక్షులుగా దేవి, కార్యదర్శిగా పి.సంజీవరెడ్డి, సహాయ కార్యదర్శిగా ఆర్.ప్రసాద్, కోశాధికారిగా విజయ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జె.యాకయ్యలతోపాటు మరో 5గురు సభ్యులను ఎన్నికున్నట్లు ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. తొలుత పలు తీర్మాణాలు చేశారు. ఈ సమావేశంలో రాజిరెడ్డి, లక్ష్మయ్య, కార్తిక్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పిడమర్తి జన్మదిన వేడుకలు

అశ్వాపురం,మే14,ప్రభాతవార్త.

ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలను మంగళవారం మంచికంటినగర్‌లోని ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా వృద్ధుల సమక్షంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు.అనంతరం వృద్ధులకు పాలు పండ్లు బ్రెడ్ పంచిపెట్టారు.ఈ సందర్భంగా గద్దల మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధనకోసం ఉస్మానియా యూనివర్సిటి కేంద్రంగా పిడమర్తి రవి అనేక ఉద్యమాలు చేపట్టారని,ఆయనపై అనేక కేసులు పెట్టినా వెనుకంజ వేయకుండా ఉద్యమాలను ముందుకు నడిపించారని,మాదిగలకు 12శాతం రిజర్వేషన్ల కోసం మలిదశ ఉద్యమం చేపట్టారని,రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకు ఉన్నతమైన పదవి కట్టబెట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గౌతం భానుప్రసాద్ విజయ్ నరేష్ చంటి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యశాలలో కరెంట్ పోతే కష్టాలెన్నో

## -జనరేటర్ లేక ఉక్కపోత, చీకట్లోనే అవస్థలు -విలివిల లాడిన గర్భిణీలు, చిన్నపిల్లల తల్లుల -రక్త సేకరణ పరీక్షలకు ఇక్కట్లే -జనరేటర్ ఏర్పాటు చేయాలంటూ ప్రజల వేడుకోలు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** పేరుగొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా తయారైంది ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాల తీరు.. ఐదు మండలాలకు పెద్దదిక్కుగా ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో కరెంట్ పోతే రోగులు పడే అవస్తలు అన్నీ ఇన్నీ కావనే చెప్పొచ్చు..అసలే వేసవి కావడంతో ఇళ్లలో ఉండే ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరైతున్న తరుణంలో పదుల సంఖ్యలో





వార్డులో ఉండే రోగుల బాధ వర్ణణాతీతం.. ఇక వైద్యశాలలో ప్రసూతి వార్డులో ఉండే గర్భిణీలు, చంటి బిడ్డలు, తల్లులు ఉక్కపోతుకు తట్టుకోలేక పిల్లలకు గాలి ఊపలేక వారు పడుతున్న ఇబ్బందులు చెప్పలేమనేది వాస్తవం. ఇటీవల కురిసిన వర్షం, గాలివాన భీభత్సానికి ప్రభుత్వ వైద్యశాల పరిసరాల్లో భారీ వృక్షాలు నేలకొరిగి విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. ఈ నేపథ్యంలో విద్యుత్తుశాఖ అధికారులు మంగళవారం వాటి మరమ్మత్తుల నేపథ్యంలో విద్యుత్తును నిలిపివేశారు. ఇంకే ముంది గంటలపాటు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడటంతో వైద్యశాల వార్డుల్లో ఉన్న వారు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరై బెడ్‌లమీద ఉండలేక గాలికోసం వార్డుల్లో పడరాని పాట్లు పడుతున్నారు. వైద్యశాలలో నిత్యం వందకు పైగా ఓపీ ఉంటుండటంతో వైద్యచికిత్స కోసం వచ్చిన వారు సైతం పడరాని పాట్లు పడ్డారు. గదుల్లో చీకటి ఫ్యాన్లు లేక వైద్యులు సైతం అవస్థలు పడ్డారనే చెప్పొచ్చు. ఇక రక్త పరీక్షగది మొత్తం చీకటి మయం కావడంతో సిబ్బంది బయటకు వచ్చి రక్తాన్ని సేకరించాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా కలెక్టర్ ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ వైద్యశాలకు విద్యుత్తు



చికిత్స చేయాలని, ప్రజల అవస్థలు దృష్టిలో పెట్టుకుని జనరేటర్‌ను ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు

**ఇల్లెందు, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌కు ఓటు వేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియేల్, మండల అధ్యక్షుడు పులిసైదులు, కామేపల్లి మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, టేకులపల్లి మండల అధ్యక్షుడు దేవానాయక్ గార్ల మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, బయ్యారం మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు బలరాం నాయక్ గెలుపుకై కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలను తెలియజేశారు.



ఎండలను సైతం లెక్కచేయకుండా మహబూబాబాద్ ఎన్నికల ఇంఛార్జిగా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎన్నం శ్రీకాంత్‌రెడ్డి, మంజుల, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా ప్రచారం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆరు గ్యారెంటీల అమలుతో ప్రజలు ఎంతో నమ్మకంతో కాంగ్రెస్ పక్షాన నిలబడ్డారని అన్నారు. ఓటింగ్ సరళితో మహబూబాబాద్ ఎంపీగా పోరిక బలరాం నాయక్ గెలుపు నల్లేరుమీద నడకేనని అన్నారు. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు దూరప్రాంతాల నుంచి సైతం వచ్చి ఓటు వేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని అన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌కోరి, ప్రధాన కార్యదర్శి జాఫర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై పోలీసుల ఉక్కుపాదం

## -సిఐ హతిరాంనాయక్

**మరిపెడ,మే14,ప్రభాతవార్త** పెరుగుతున్న టెక్నాలజికి అనుగుణంగా సైబర్ నేరాలు సైతం విపరీతంగా పెరిగిపోతున్నాయని ఈ నేరాలను అరికట్టేందుకు ఎప్పటికప్పుడు సరికొత్త పద్ధతులు అవలంభిస్తున్నామని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హతిరాంనాయక్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు కొత్తపుంతలు తొక్కుతూ వివిధ రంగాలకు విస్తరిస్తుందన్నారు. నేటి టెక్నాలజి మనిషి జీవితంలో భాగమైపొయి ఒదని జనాభా కంటే ఎక్కువగా సెల్‌ఫోన్‌లు వాడటం వలన సైబర్ నేరాలకు అనుకూలంగా ఉన్నాయన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడుపరాదని



మైనర్లు వాహనాలు నడిపితే సహించేది లేదన్నారు. అట్టి యజమానిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ట్రాక్టర్ యజమానులు ప్రతి ట్రాక్టర్ వెనుకగాల రెడియం స్టిక్కర్‌లు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. న్యాయాన్ని, ధరాన్ని కాపాడుతూ సామాన్య ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి సేవ చేయడమే పోలీసుల కర్తవ్యం అన్నారు.

టెక్నాలజి ఎంత పెరుగుతుందో టెక్నాలజి కూడా అదేస్థాయిలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. ఈ నేరాలను అరికట్టేందుకు టోల్ ఫ్రి నెంబర్ 1930ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెల్‌ఫోయిందని అధైర్యపడొద్దని కేంద్రప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన సిఈఐఆర్‌లో తమ వివరాలు నమోదు చేస్తే ఫోన్ ఎక్కడుందో తెలుసుకునే అవకాశం ఉందన్నారు. సిఐ వెంట ఎస్సైలు ఎస్.కె తాహెర్‌బాబా, గంద్ర సంతోష్ ఉన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# రక్షణతో కూడి పనిగంటలు పెంచి ఉత్పత్తి పెంచాలి




**ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త14:** యంత్ర పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించి వాటి పనిగంటలను సైతం పెంచి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని పెంచాలిని జేకే ఓసీఅధికారి బొల్లెం వెంకటేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం గని ప్రాంగణం వద్ద నిర్వహించిన ఉత్పత్తి అవగాహన సదస్సులో అయన పాల్గొని మట్లాడుతూ, సంస్థ యాజమాన్యం నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు సంస్థ అందించిన యాంత్రాలను వినియోగించి లక్ష్యాన్నిసాధించాలన్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉత్పిత్తిపై ప్రభావం పడకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రక్షణతో కూడిన ఉత్పత్తే లక్ష్యంగసంస్థ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారలు శివప్రసాద్, సుధకార్, చిన్నయ్య, సంజీవ్‌చారి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పంతులు తండాలో

## పొంచి ఉన్న విద్యుత్ ప్రమాధం

## పట్టించుకోని విద్యుత్ అధికారులు

**దంతాలపల్లి,మే 14, ప్రభాతవార్త**



విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మండలంలోని బీరిశెటిగూడెం శివారు పంతులు తండాలో విద్యుత్ స్దంభం విరగడానికి సిద్దంగా ఉండి, ఏ సమయంలో విరుగుతుందో, ఏలాంటి ఘోరమైన విద్యుత్ ప్రమాధం జరగనుందోనని తండావాసలు క్షణంక్షణం అందోళన చెందాల్సిన పరిస్దితి నెలకొందని ఆవేదన చెందుతున్నారు. ఈ సందర్భంగా పలువురు తండాకు చెందిన ప్రజలు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ....పలుమార్లు విద్యుత్ ఏఈకి విద్యుత్‌స్దంభం విషయమై పలుమార్లు సమాచారం ఇచ్చి మరమత్తులు చేయాలని కోరినప్పటికి ఏలాంటి ప్రయోజనం లేదని అసలు తమగోడు విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వీస్తున్న గాలులకు విద్యుత్‌స్దంభం ఏ క్షణమైన విరుగొచ్చునని, తరువాత తండాలో జరిగే విద్యుత్ ప్రమాధానికి విద్యుత్ అధికారులే బాద్యత వహించాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకుని తండావాసులను విద్యుత్ ప్రమాధం నుండి కాపాడాలని కోరుతున్నారు.

# బోర్డులు తిపేసిన రియల్ ఎస్టేట్‌లు

-లబోదిబో మంటున్న లబ్దిదారులు -ఆనవాళ్ళు కోల్పోతున్న చిన్ననీటి వనరులు

-అడ్డగోలుగా రహదారులు ధ్వంసం -పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయిస్తున్న బాధితులు

-హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్న క్షేత్రస్థాయి అధికారులు -చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

*గుండాల, ప్రభాతవార్త :*
అనధికారిక వెంచర్ల ఏర్పాట్లతో అమాయక ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఫామ్ ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లు నిర్వహించడమే కాకుండా ప్రభుత్వం నిబంధనలను తుంగలో తుక్కుతూ అమాయక ప్రజలను నట్టేటా ముంచే ధోరణిని అవలంభించడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీ ఎత్తున గండి కొడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ... గత దశాబ్ధాల క్రితం కొంతమంది వ్యవసాయ భూములుగా సబ్ రిజిష్టర్



కార్యాలయాల్లో భూములను కొనుగోలు చేసిన భూములను తన అవసరాల నిమిత్తం రియల్టర్‌లకు అమ్ముకున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని మరిపడిగ గ్రామంలో కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు వ్యవసాయ భూములను కొనుగోలు చేసి అనధికారిక వెంచర్లు నిర్వహిస్తూ రోడ్లు, సుగంధం చెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్భాట ప్రచారం సృష్టిస్తూ నిబంధనలను పూర్తిగా విస్మరిస్తూ కుంట చొప్పున వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు తెలుస్తుంది.

మరిపడగ గ్రామంలో 1987లో అక్కడి స్థానికులు సర్వే నెంబర్ 123లో భూములు కొనుగోలు చేస్తున్న సందర్భంలో తూర్పు దిక్కున కుంటలు ఉన్నట్లు హద్దులుగా పెట్టుకుని పట్టాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కాగా రియలేస్టేట్ వ్యాపారులు సదరు హద్దుల్లో పేర్కొన్నా ఆనవాళ్ళు లేకుండా అధికారులను నమ్మిస్తూ తూర్పు, పడమర 30 ఫీట్ల చొప్పున రోడ్లు ఉన్నాయని, లబ్ధిదారులకు పాచికలు ఎరవేస్తూ రియలేస్టేట్ వ్యాపారులు లబ్దిదారులకు కుచ్చుటోపి పెడుతున్నారు. దీనికి తోడు ఫాం ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లను నిర్వహిస్తున్న ఒక రియలేస్టేట్ వ్యాపారి తనకు 74 బిట్లలో సుమారు 20 ఎకరాల భూమి ఖరీదు చేసినప్పటికి సదరు భూములను సాదా బైనామాలోనే పట్టాలు మార్పిడి జరిగినట్లు రెవెన్యూ రికార్డులు వెల్లడిస్తుండడం గమనార్హం.



సదరు రియలేస్టేట్ నిర్వహిస్తున్న అనధికారిక వెంచర్లలో తన పేరిట కలిగిన 74 బిట్లలలో కేవలం 8 నెంబర్లు మాత్రమే పట్టా భూములుగా




మిగిలిన 74 బిట్లు సాదాబైనామాలోనే ఖరీదు చేస్తున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నప్పటికి సంబంధిత అధికారులను మచ్చిక చేసుకుని



వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకుంటూ తమ వ్యాపారాలను మూడు పువ్వులు, ఆరు కాయలుగా నిర్వహిస్తున్నారు. కాగా ... వెంచర్లు నిర్వహించే రియలేస్టేట్ వ్యాపారులు తరుచూ రియలేస్టేట్ నిర్వహణ బోర్డులు తిప్పేయడమే కాకుండా గతంలో ఖరీదు చేసిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో పేర్కొన్న హద్దులను ఆనవాళ్ళు లేకుండా చెరిపి వేయడంతో పాటు గతంలో చూయించిన రహదారులను ధ్వంసం చేస్తున్నారు. ఇటీవల సదరు వెంచర్లలో భూములను కొనుగోలు చేసిన లబ్ధిదారులు తమకు పట్టాల మార్పిడి సందర్భంగా చూపించిన హద్దులను ధ్వంసం చేయడమే ఫ్లాట్ల ఆనవాళ్ళు లేకుండా చేస్తున్నారని కొంతమంది ఇటీవల జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి.



ఇదిలా ఉండగా అనధికారిక వెంచర్ల పేరుతో రియలేస్టేట్ వ్యాపారాలు నిర్వహిస్తున్న సదరు వెంచర్‌లలో భూముల క్రమవిక్రయాలు జరపకుండా నిషేధ ఆజ్ఞల బోర్డులు ఏర్పాటు చేయాలని సాక్షాత్తు జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలోని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్థానిక పంచాయతీ అధికారులు ఫాం ల్యాండ్ ముసుగులో కొనసాగుతున్న వెంచర్లలలో క్రయ విక్రయాలు జరపవద్దంటూ నిషేధ ఆజ్ఞ బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు ఇట్టి భూముల్లో వెంచర్లను నిర్వహించడానికి ఎటువంటి అనుమతులు లేవంటూ సదరు గ్రామపంచాయతీ పరిధిలో ఏకంగా నోటీసులను అతికించారు. అయినా అవేమి తమకు పట్టవన్న చందంగా కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు గతంలో నిర్వహించిన రియలేస్టేట్ బోర్డులను తిప్పి వేయడమే కాకుండా



ఉన్నతాధికారుల ఆదేశాలను తుంగలో తొక్కుతూ ఒక వైపు ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొట్టడం, మరోవైపు వెంచర్లను నిర్వహించే గ్రామపంచాయతీలను చెందాల్సిన 10 శాతం భూములు సైతం చెందకుండా దొడ్డి దారిన వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మారుస్తూ రియలేస్టేట్ వ్యాపారులను దర్జాగా నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలోని మరిపెడగ, అనంతారం, వెల్మజాల గ్రామాల్లో అనధికారిక వెంచర్ల పేరిట ఫాం ల్యాండ్స్‌లో రియలేస్టేట్ వ్యాపారాలు నిర్వహిస్తున్న భూములపై సంబంధిత అధికారులు స్పందించి ఏ మేరకు కొరడా జులిపిస్తారో వేచి చూడాల్సిందే.

## తుమ్మలను కలిసిన వేంసూరు నాయకులు



*దమ్మపేట, మే 14 ప్రభాతవార్త:*
వేంసూరు మండల పరిధిలోని లింగంపాలెం నాయకులు మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలవడం జరిగింది. మండలంలోని గండుగులపల్లిలో తుమ్మల స్వగృహంలో కలుసుకున్న నాయకులు మాట్లాడుతూ వేంసూరు మండలంలో కొత్త పామాయిల్ కర్మాగారాన్ని ఏర్పాటు చేయడం, లింగంపాలెం దగ్గర ఎగ్జిట్ చేపించడం వంటి రెండు అంశాలను తుమ్మల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తుమ్మల మాట్లాడుతూ లింగంపాలెం దగ్గర ఎగ్జిట్ చేపించడం మరియు కొత్త పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వంటి అంశాలపై పూర్తి బాధ్యత నాదే నని అతి తొందర్లోనే వీటికి సంబంధించిన జీవోను తీసుకువచ్చి మీకు న్యాయం చేస్తానని తుమ్మల వారికి హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో వేంసూరు మండలంలో పామాయిల్ సాగును మరింత ప్రోత్సహించాలని రైతులను కోరారు.

### మండల నాయకులతో తుమ్మల సమావేశం:

మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో మండల నాయకులతో తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్లమెంట్ ఎన్నికల్లో మండలంలో విశేషంగా కృషి చేశారని అన్నారు. ప్రతీ ఒక్కరూ పాత, కొత్త తేడా లేకుండా రానున్న రోజుల్లో ఇదే ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## లాఠీఛార్జ్ చేయించిన ఆర్డీఓపై చర్య తీసుకోవాలి

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*
ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీ ఛార్జ్ చేయించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) పెద్దపల్లి జిల్లా శాఖ తీవ్రంగా పక్షాన తీవ్రంగా ఖండించారు. ఆర్డీఓ, పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలో ఒకే రకమైన రెమ్యూనకేషన్ ఇవ్వాలని, పిఓ, ఎపిఓలకు రోజుకు 600, ఓపిఓలకు రూ.400 రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 691ని ఈ నెల 11న విడుదల చేసిందని, ఆ ఉత్తర్వుల ప్రకారమే మెదక్ నియోజక వర్గ పరిధిలోని మెదక్, నర్సాపూర్, సిద్ధిపేట, గజ్వేల్ నియోజక వర్గాల్లో పిఓ, ఎపిఓలకు రూ.3150లు చెల్లించగా, నారాయణఖేడ్‌లో 2400 మాత్రమే ఇచ్చారని, ఒకే పార్లమెంట్ నియోజక వర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఓ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీఛార్జ్ చేసి ఉపాధ్యాయులను గాయపరిచారని, నిబంధనలను పాటించకుండా, ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం ఆర్డీఓ, పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలోనే అత్యధిక పోలింగ్ భువనగిరిలోనే

## -రికార్డు స్థాయిలో పోలింగ్ 76.78 శాతం పోలింగ్

*భువనగిరి, ప్రభాతవార్త :*
సోమవారం రాత్రి వరకు కొనసాగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో రాష్ట్రంలోనే అత్యధికంగా భువనగిరిలో 76.78 శాతం రికార్డు స్థాయిలో నమోదైంది. కాగా పోలింగ్‌కు ముందకు రోజు రాత్రి ప్రధాన పార్టీల నుంచి పోటీ చేసే ఒక అభ్యర్థి పోటీ పడి తాయిలాలను ఎరవేయడంతో ఓటర్లను ఏ మేరకు ప్రభావం చూపుతుందో పోలింగ్ రోజు స్పష్టం కానుంది. ఇదిలా ఉండగా ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న మరో అభ్యర్థి సైతం సదరు అభ్యర్థికి ధీటుగా తాయిలాలను ఎర వేస్తున్నారని జోరుగా ప్రచారం జరిగిన ఎటువంటి తాయిలాలను ఎరవేయకపోవడంతో అభ్యర్థికి గెలుపు కోసం పనిచేసే నేతలు, కార్యకర్తలు కొంత నిరుత్సాహానికి లోను కావడమే కాకుండా ఓటర్లను ఆశించిన స్థాయిలో ఓటు అడగలేకపోయామని ఆ పార్టీ నేతలే బాహాటంగా చర్చించుకుంటుండడం గమనార్హం.

ఇదిలా ఉండగా పోలింగ్ ముందు రోజు రాత్రి ఎర వేసిన తాయిలాలే ప్రభావితం చూపితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీలో నిలిచే అభ్యర్థులు లక్షలు ధార పోయాల్సిన పరిస్థితి తలెత్తే అవకాశాలు లేకపోలేదు. ఇదిలా ఉండగా ... గెలుపుపై ఎవరి ధీమా వారిదే అన్నట్లు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఉన్నారు. గత 15 రోజులుగా ధారపోసిన శ్రమ, తాయిలాలు తమకు ఏ మేరకు కలిసి వస్తాయోనని పోటీలో ఉన్న కొంతమంది అభ్యర్థులు పోలింగ్ సరళిపై కూడికలు, తీసివేతల్లో నిమగ్నమైనట్లు సమాచారం. పార్టీ శ్రేణుల్లో అంతర్గత సమీక్షలు జరపడం ప్రారంభించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగియడంతో అటు పోలీసు యంత్రాంగం, ఇటు పోలీసు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# శతవసంతంలోకి తిమ్మరాయినిపహాడ్ గ్రామం

-సుందరంగా ముస్తాబైన గ్రామం

-విద్యుద్దీపాలతో వెలుగుతున్న పునీత రాయప్ప చర్చి

-నేటి నుండి మూడు రోజుల పాటు శతవసంత వేడుకలు



చెన్నారావుపేట, మే 14, ప్రభాతవార్త

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా శతవసంతంలోకి అడుగుపెడుతున్న వేల ఆ గ్రామంలో ఇంటింటా సంతోషాలు వెల్లివిరుస్తుండగా గ్రామంతో పాటు ఆలయాలు సుందరంగా ముస్తాబై విద్యుద్దీపాలతో వెలుగొందుతున్న దృశ్యాలు మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో కనిపిస్తుంది. నాడు పాఖాల వట్టెవాగు పరివాహక ప్రాంతంలో కొద్దిపాటి ఇండ్లతో ఏర్పడిన గ్రామం నేటికి దినదినాభివృద్ధి చెందుతూ అన్ని రంగల్లో ఆదర్శంగా నిలుస్తూ జిల్లాలోనే గ్రామం ఓ ప్రత్యేక గుర్తింపును సంతరించుకుంది. నాటి గ్రామ పెద్దలు చెప్పిన కథనం మేరకు గ్రామం 1924 సంవత్సరంలో ఏర్పడిందన్నారు. పూర్తిగా వ్యవసాయ పాడిపరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు. గ్రామంలో అత్యధికంగా క్రిస్టియన్ జనాభా ఉండటంతో ఎక్కడ చూసిన అందుకు సంబందించిన ఆలయాలు, చిహ్నాలు దర్శనమిస్తుంటాయి.

-మూడు రోజుల పాటు శత వసంత వేడుకలు....

కాగ గ్రామం ఏర్పడి వందో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్బంగా స్థానిక పునీత రాయప్ప చర్చి ఫాదర్ యాగారెడ్డి, ఇతర గ్రామ పెద్దలు పీఠాధిపతులు మూడు రోజుల వేడుకలకు సిద్దమయ్యారు. ఇందులో భాగంగా ఈ నెల 15న మధ్యాహ్నం అతిధులకు బంధుమిత్రులకు స్థానిక కమ్యూనిటీ హాల్ లో సహపంక్తి భోజనం సాయంత్రం 5.30గంటలకు గతంలో మరణించిన వారి ఆత్మ నిత్య విశ్రాంతి కొరకు సమిష్టి దివ్యబలిపూజ, అలాగే 16న సాయంత్రం దేవతస్వరూపంతో గ్రామ పురవీదుల్లో ప్రదిక్షణ, కొవ్వత్తుల సమర్పణ, రాత్రి 8.30గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, మే 17న ఉదయం 9.30గంటలకు పీఠాధిపతులచే సమిష్టి దివ్యబలిపూజ, సాయంత్రం 5.30గంటలకు ఫాదర్ పునీత రాయప్ప స్వరూపంతో గ్రామ పురవీదుల్లో ప్రదిక్షణ ఆశీర్వాద ప్రార్ధన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం హైదరాబాద్ అగ్రపీఠాధిపతులు పూల ఆందోనితో పాటు సహఅర్చకులు ఉడుముల బాల, ఎండి.ప్రకాశం, చిన్నబత్తిని భాగ్యమ్మ, ప్రకాష్, దవన్‌కుమార్‌లు రానున్నారు.

-ముస్తాబైన గ్రామం.. చర్చి...

కాగా శత వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్బంగా గ్రామంతో పాటు తెలంగాణలోని రెండవ అత్యంత విశాలమైన చర్చి, అలాగే తమ తమ ఇండ్లను ఎంతో సుందరంగా అలంకరించుకున్నారు. ముఖ్యంగా రాత్రి పూట చర్చి విద్యుద్దీపాలతో దేదీబ్యమానంగా వెలుగొందుతుంది. కాగా శత వసంతాల సందర్బంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు బంధు మిత్రులతో కళకళలాడుతోంది.

# గాలివాన బీభత్సం ఇండ్లు ధ్వంసం

-ఒక వ్యక్తి తలకు తీవ్ర గాయాలు

నర్సంపేట, మే 14, ప్రభాతవార్త

గాలివాన బీవత్సానికి ఇండ్ల రేకులు కొట్టుకుపోయి ఇండ్లు ధ్వంసమైన సంఘటన నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి, బుచ్చినాయక్‌తండ గ్రామాలలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం కూడిన వర్షం బీవత్సానికి చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన భూషబోయిన తిరుపతి అనే వ్యక్తి ఇంటి రేకులు ధ్వంసమై ఇంట్లో ఉన్న తిరుపతి తలకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే ఇదే గ్రామపంచాయతీ శివారు బుచ్చినాయక్‌తండాకు చెందిన అజీనమర రవి అనే గిరిజన కుటుంబం ఇంటిపై కప్పు గాలివాన బీవత్సానికి కొట్టుకుపోయాయి. ఈ సందర్బంగా బాధితులు తిరుపతి, రవి మాట్లాడుతూ అకాల వర్షాలు గాలివానతో వచ్చిన సంఘటన పట్ల వారు నివాసం ఉంటున్న ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా తమ కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.



# ధాన్యాన్ని కాపాడేందుకు రైతుల ఇక్కట్లు

చెన్నారావుపేట, మే 14, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి సాగు చేసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు మండలంలోని రైతులు పడరాని పాట్లుపడుతున్నారు. ప్రస్తుతం యాసంగిలో వరి కోత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతన్నలు ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో సిద్దంగా ఉంచుకున్నారు. కాగా రెండు రోజుల క్రితం గాలివాన బీభత్సంతో ధాన్యం తడిచి రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే. కాగా మంగళవారం సాయంత్రం వాతావరణంలో మార్పులు వచ్చి గాలి దుమారం వీయడంతో రైతులంతా ధాన్యాన్ని కాపాడుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. కల్లాలు, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవకుండా ఉండేందుకు పరదాలు కప్పుతున్నారు. చేతికందిన పంట చివరి దశలో నానా ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. ఎప్పుడు ఎలాంటి ఉపద్రవ వచ్చిపడుతుందో అని రైతులు నానా తంటాలు పడుతున్నారు. కాగా మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా కొనుగోళ్ల ఆలస్యం కాకుండా వేగవంతం కావాలని రైతులు కోరుతున్నారు. కాంటాలు ఆలస్యమైతే ధాన్యం వర్షానికి తడిచే ప్రమాదం ఉందంటున్నారు.






## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### కాంగ్రెస్ గెలుపు తథ్యం

కారేపల్లి, మే 14, ప్రభాతవార్త :



పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ గెలుపు తథ్యం అని మండల కాంగ్రెస్ నాయకులు నాగండ్ల జగన్ అన్నారు. కారేపల్లి మండలం సీతారాంపురం లో మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి పాటుపడిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### బాధిత కుటుంబానికి స్వచ్ఛంద సంస్థ చే చేయూత

నాలుగు నెలలుగా నిత్యావసర వస్తువులు అందజేత



కారేపలి, మే 14, ప్రభాతవార్త :

ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్న బాధితురాలి కుటుందానికి ఆకలి అందరిదీ అనే స్వచ్ఛంద సంస్థ బాసటగా నిలిచింది ఆ సంస్థ ప్రతినిధి చిన్ని నిరుపేదలు అయినటువంటి గాంధీ నగర్ గ్రామానికి చెందిన ఎజ్జు సునీత కు నాలుగు నెలలకు సరిపడు నిత్యావసర వస్తువులను అందజేశారు గత పదినెలల క్రితం యాక్సిడెంట్ అయి రెండు కాళ్ళు కోల్పోవడం జరిగింది. ఆకలి అందరిదీ కోఆర్డినేటర్ ప్రకృద్దీన్ విషయం తెలుసుకొని నాలుగు నెలలకు సరిపోను నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రఫీ సుదర్శన్ మరియుగాంధీనగర్ గ్రామంలో ఉన్నటువంటి పెద్దలు గోవర్ధనగిరి దశరథ న్యాయవాది, కల్తీ బుచ్చయ్య జాగటి వినోద జాగటి నాగేశ్వరరావు గోవర్ధనగిరి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి



కారేపల్లి, మే 14,, ప్రభాతవార్త :

గ్రామ సమస్యలు. పరిష్కరించాలని కోరుతూ శసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కు గోవింద తండా గ్రామస్తులు వినతిపత్రాన్ని అందజేశారు . గోవింద్ తండా గ్రామ సమస్యలపై మంగళవారం గ్రామస్తులు కొత్తగూడెంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యేను కలిసి సమస్యలు వివరించారు. ఖమ్మం నుండి మాదారం వరకు నడుసు ఆర్టిసి బస్సు ను గోవింద్ తండా వరకు పొడిగించాలని, డోలమైట్ మైన్స్ నుండి వెళ్తున్న వృధా నీటిని గోవింద్ తండా చెరువులోకి మళ్లించాలని గ్రామస్తులు వినతిలో ఎమ్మెల్యేలను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఖమ్మం డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సును గోవింద్ తండా వరకు పొడిగించాలని ఆదేశించారు. డోలమైట్ మైన్స్ నీటిని గోవింద్ తండాకు తరలించేలా చర్యలు చేపట్టాలని మైన్స్ అధికారులను కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు నాగేష్, బానోత్ కోటి, వాంకుడోత్ వీరన్న, వీరు, బానోత్ శివ, మధు తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

### కూడికలు, తీసివేతల్లో నిమఘ్నమైన

# ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు

**తల్లాడ, మే 14, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికలు జరిగి 24 గంటలు పూర్తి కాక ముందే ప్రధాన రాజకీయ పార్టీలు కూడికలు, తీసివేతల్లో నిమఘ్నమయ్యారు. మండలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రధాన పార్టీలుగా ఉండగా బిజేపి కూడా టీడిపి మద్దతుతో చాప క్రింద నీరులా మారిందని నాయకులు ఆరోపిస్తున్నారు. గత డిసెంబర్ నెలలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, టిడిపిలు కసితో పనిచేసి బీఆర్ఎస్‌ను చావు దెబ్బ కొట్టగా ఐదు నెలలు గడవక ముందే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంఆర్పిఎస్, టిడిపి నుండి ఓ వర్గం బిజేపికు మద్ధతు ప్రకటించగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య పోటీ ఉత్కంఠభరితంగా జరగ్గా, మండలంలో కాంగ్రెస్‌నే పై చెయ్యి సాధించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత బీఆర్ఎస్‌కు లాభిస్తుందని బీఆర్ఎస్ నాయకులు వ్యాఖ్యానిస్తుండగా, బీఆర్ఎస్‌కు ఇటీవల వివిధ గ్రామాల్లో రాజీనామాలు చేసి కాంగ్రెస్‌లో చేరారని, దీంతో గత అసెంబ్లి ఎన్నికల కంటే మెజార్టి రెట్టింపు వస్తుందని కాంగ్రెస్ నాయకులు చెబుతుండగా బిజేపికి పోలయ్యే ఓట్లతో ఏ పార్టీకు నష్టం జరుగుతుందనేది ఎన్నికల అనంతరం తేలాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఎంఆర్పిఎస్ ఓట్లు కాంగ్రెస్, బీఆర్ఎస్‌కే క్రాస్ అయ్యాయని, బిజేపికి నామమాత్రంగా ఓట్లు కూడా పడలేదని తెలుస్తోంది. ఇదిలా ఉండగా బిజేపికి తల్లాడ, మల్లారం గ్రామాల్లో మూడంకెలకు మించి ఓట్లు పడచ్చొని ఆ పార్టీ నాయకులు బహిరంగంగానే వెల్లడిస్తున్నారు. గత అసెంబ్లి ఎన్నికల కంటే బిజేపికి ఈ ఎన్నికల్లో మెరుగైన ఓటు బ్యాంక్ పొందనుంది. ప్రధానంగా బీఆర్ఎస్ నాయకులు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ ఎన్నికలు రిహార్సల్‌గా భావిస్తుండటంతో ఓటర్ తీర్పు వెల్లడి కావాలంటే మరో 22 రోజులు ఆగాల్సిందే.

# కాంగ్రెస్‌లో కష్టపడ్డ వారికే భవిష్యత్

## సత్తుపల్లి నుండి ఆర్ఆర్ఆర్‌కు 50 వేల మెజార్టీ తెస్తాం
## రాష్ట్రంలోనే సత్తుపల్లిలో అత్యధికంగా 80శాతం పోలింగ్ నమోదు
## విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి,దయానంద్

**సత్తుపల్లి, మే 14, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకే భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి, దయానంద్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్‌లు అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి ఆదివారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో కూడా పోల్ కాని ఓటింగ్ సత్తుపల్లి నియోజకవర్గంలో అత్యధికంగా 85 శాతం పోలింగ్ జరిగేందుకు కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజసేందుకు సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో సైతం గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అత్యధిక మోజర్టీతో డాక్టర్ రాఘమయిని ఎమ్మెల్యేగా గెలిపించారని ఇంత కష్టపడి బాధ్యతగా పని చేసిన మీ అందరికీ తోడూ నీడగా ఉంటామని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. పార్టీలో ఇంటి దొంగల్లా పనిచేసే వారికి భవిష్యత్‌లో వారికి పుట్టగతులు ఉండవని, ఇటువంటి వారిని ఏరేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారిని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తీవ్ర ఎండలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,జిల్లా మంత్రులైన భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల పిలుపు మేరకు నియోజకవర్గంలో అన్ని మండలాల్లోని కార్యకర్తలు, నాయకులు కష్టపడి పోలింగ్ శాతాన్ని కూడా నమోదైయ్యేలా కృషి చేశారని ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, ఓటర్లకు ఎమ్మెల్యే డా. రాఘమయి, డా. దయానంద్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామరెడ్డికి 40 నుండి 50 వేల వరకు మెజార్టీ వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో ఎలా ఐక్యమత్యంతో పని చేశారో రానున్న పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా అదే తరహాలోపార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే డా.. రాఘమయి మరియు డా. దయానంద్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జి చల్లగుళ్ల నర్సింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివ వేణు, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, మందపాటి పద్మవతి జ్యోతి, కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఉడతనేని అప్పారావు, సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, వేంసూరు, తల్లాడ మండల పార్టీ అధ్యక్షుడు కాసర్ల చంద్రశేఖర్‌రెడ్డి, కాపా సుధాకర్, పసుమర్తి చందర్రావు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

### యాక్సిడెంట్ కేసులో ఒకరికి

# సంవత్సరం జైలుశిక్ష, జరిమాన

**-ఎస్సై తాహెర్‌బాబా**

**మరిపెడ,మే14,ప్రభాతవార్త**

మరిపెడ బంగ్లాకు చెందిన ఒకరికి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఒక సంవత్సరం జైలుశిక్షతో పాటు జరిమానా విదించారని ఎస్సై తాహెర్‌బాబా తెలిపారు. మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో తెలిపిన వివరాల ప్రకారం 2014సంవత్సరంలో మరిపెడ బంగ్లాకు చెందిన భూక్య లక్ష్మణ్ తన ద్విచక్ర వాహనంపై దంటకుంట తండా నుండి మరిపెడకు వెళ్తుండగా పెద్దనాగారంకు చెందిన బానోత్ రమేష్ ఎపి36 3720 నెంబరు గల ట్రాక్టర్‌ను అజాగ్రత్తగా నడిపి ఫణిభవాని గుడి దగ్గర ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న లక్ష్మణ్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. 2014లో మరిపెడ పోలీస్‌స్టేసన్‌లో మంగత్య పిర్యాదు చేయగా అప్పటి ఎస్సై నాగభూషణం కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో సాక్ష్యాదారాలు ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ వాదించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత బానోత్ రమేష్‌కు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 1500 జరిమానా విదిస్తూ తీర్పు ఇచ్చారు. కోర్టు కానిస్టేబుల్ రామ్‌నారాయణను తొర్రూరు డిఎస్పి సురేష్, సిఐ హతిరాం, ఎస్సై తాహెర్‌బాబాలు అభినందించారు.



### పోలింగ్‌కు సహకరించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపిన అధికారులు

**కల్లూరు, మే 14, ప్రభాతవార్త**




ఈ నెల 13వ తేదీ సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సహకరించిన ఓటర్లందరికి అధికారులు ధన్యవాదాలు తెలిపారు. అత్యధికంగా కల్లూరు మండలంలో పోలింగ్ సరళి పెరిగేందుకు ఓటర్లలో చైతన్యం రావడంతో మండల పరిధిలోని కొన్ని పంచాయితీలలో 80 నుంచి 92 శాతం వరకు పోలింగ్ శాతం నమోదు కావడంతో ఓటర్లకు ఆర్డిఓ రాజేంద్ర, తహాశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎస్సై షాకీర్, సెక్టోరియల్ అధికారులు ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రతి ఓటరుకు కల్లూరు ఎస్సై ధన్యవాదాలు తెలిపారు. గ్రామాలలో ఓటరు చైతన్య కార్యక్రమాలు, కళాజాతా కార్యక్రమాల ద్వారా ఓటర్లలో అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం ద్వారానే అత్యధికంగా ఓటర్ సరళి నమోదయినట్లు ఆర్డిఓ రాజేంద్ర తెలిపారు. అదే విధంగా ప్రతి ఓటరులో చైతన్యం రావడం వలన ఓటింగ్ శాతం పెరిగిందని ఆర్డిఓ తెలిపారు.

### ఆంధ్రా ఫలితాలపై తల్లాడలో కాయ్ రాజా కాయ్...

#### ఇప్పటికే కోటి రూపాయలు పందెం...డబ్బులు జమ...

**తల్లాడ, మే 14, ప్రభాతవార్త**



తెలంగాణలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితం అలా ఉంచి ఆంధ్రాలో టిడిపి, వైఎస్సార్ సిపిల పై తల్లాడ, వైరాకు చెందిన వారు కోటి పది లక్షల రూపాయలు పందెం కాసి, తల్లాడలోని ఓ వ్యాపారి వద్ద ఉంచినట్లు తెలిసింది. ఆంధ్రాలో టిడిపి అధికారంలోకి వస్తుందని నారాయణపురంకు చెందిన కొందరు వ్యక్తులు వైరా మండలానికి చెందిన కొందరు వైఎస్సార్ సిపి అధికారంలోకి వస్తుందని కోటి పది లక్షల రూపాయల వరకు పందెం వేసి ఆ నగదును ఓ వ్యాపారి వద్ద ఉంచినట్లు తెలిసింది. ఆదివారం సాయంత్రం నుండే పందాలపై దృష్టి సారించడంతో చర్చనీయాంశంగా మారింది. తల్లాడ, వైరా మండలాలు ఆంధ్రా సరిహద్దున ఉండటంతో అక్కడి ఫలితాలపైనే ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. స్థానికంగా ఉన్న వారు ఆంధ్రాలో ఉన్న వారి బంధువులకు ఫోన్‌లు చేసి అక్కడి పరిస్థితులను ఫోన్ ద్వారా తెలుసుకుని పందాలపై దృష్టి సారించడంతో ఈ పరిస్థితి నెలకొంది.

### నర్సంపేటలో గేదెల దొంగలు అరెస్టు

**నర్సంపేట, మే 14, ప్రభాతవార్త**



గత కొంత కాలం నుంచి నర్సంపేట ఏరియాలో [illegible] అవహరించుకొనిపోయే ముఠాను గ్రామస్తులు పట్టుకున్నారు. పట్టణంలోని సర్వాపురం 5వ వార్డులో సోమవారం రాత్రి నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు రైతులు ఆరుబయట కట్టేసిన ఆవులను, గేదెలను దొంగతనంగా విడుచుకుపోతున్న క్రమంలో గ్రామస్తులు వారిని వెంబడించారు. వీరిలో మేరి అనే మహిళ పట్టుబడగా స్థంబానికి కట్టేశారు. మరో ముగ్గురు వ్యక్తు లు తప్పించుకొని పోయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇట్టి విషయమై స్థానిక పోలీసులు విచారణ చేయాలని సర్వాపురం గ్రామస్తులు కోరుతున్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

మహబూబాబాద్ నె్రహసెంటర్,మే14,ప్రభాతవార్త



వడదెబ్బతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మున్సిపాలిటి పరిధిలోని శనిగపురం శివారు బట్టుతండాలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఎన్నికల్లో తన ఓటుహక్కు వినియోగించుకుని తిరిగి ఇంటికి రాగా ఎండవేడికి వడదెబ్బకు గురికావడంతో రాత్రి సమయంలో మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి భార్య ద్వాలి ఉండగా ఇద్దరు కుమారులు ఇదివరకే చిపోవడంతో ఆ కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోయింది. కాగా విషయం తెలుసుకున్న జిల్లాకాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్‌రామరాజు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## దోషులు ఎంతటి వారైనా



## చట్ట ప్రకారం శిక్షించాలి

### -జర్నలిస్టుపై దాడికి నల్లబ్యాడ్జిలతో నిరసన

బయ్యారం,మే14,ప్రభాతవార్త

మహబూబాబాద్‌జిల్లాలో ఇసుక మాఫియా పెట్రేగిపోతుంది. తాజాగా తన ఇసుక మాఫియా గురించి వార్త రాశాడనే అక్కసుతో జిల్లాలోని బయ్యారం మండలానికి చెందిన సత్తిరెడ్డి అనే వ్యక్తి బయ్యారం మండల దిశ రిపోర్టర్‌గా పనిచేస్తున్న నాయిని ఇంద్రరెడ్డిపై కర్రతో దాడిచేసి హత్యాయత్నం చేయడాన్ని అఖిలపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. లోక్‌సభ ఎన్నికల సమయంలో పోలింగ్‌కేంద్రం వద్ద విధుల్లో ఉన్న జర్నలిస్టుపై జరిగిన దాడిని ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, రాజకీయ నాయకులు ఖండించారు. రిపోర్టర్‌పై దాడిచేసిన ఇతనిపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ దాడిని నిరసిస్తూ బయ్యారం అఖిలపక్షం నేతలు, ప్రెస్‌క్లబ్ సభ్యులు మంగళవారం నల్లబ్యాడ్జితో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేసి అనంతరం విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. బయ్యారం పోలీసులు పటిష్ఠంగా కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుమన్‌రెడ్డి, ఉప్పలపాటి దినేష్, ప్రకాష్‌రెడ్డి, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, నర్సయ్య, చంద్రమౌళి, నవీన్, సంపత్, గణేష్, మహేష్, వెంకట్రాం, మునేందర్, వినయ్, కపిల్, నాయకులు వెంకన్న, మోహన్, రాకేష్, వీరభద్రం, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, మధుకర్, రాజు, కీర్తిఉదయ్, లెనిన్, గోపి, శ్రీకాంత్, గణేష్, సందీప్ తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## జర్నలిస్టుపై దాడిలో వ్యక్తిపై కేసు నమోదు

మహబూబాబాద్,మే14,ప్రభాతవార్త

జిల్లాలోని జర్నలిస్టు అయోధ్య రామయ్యపై దాడికి పాల్పడ్డ వేల్పుల రాజుపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై దీపిక తెలిపారు. జర్నలిస్టు అయోధ్యరామయ్య ఈ నెల 13న న్యూస్ కవరేజ్‌లో భాగంగా గాంధీపురానికి వెళ్లగా అక్కడ వేల్పుల రాజు అనే వ్యక్తి పాత గొడవలను దృష్టిలో ఉంచుకొని రామయ్య బైక్‌ను అడ్డగించి అతనిపై దాడికి పాల్పడ్డాడు. అయోధ్య రామయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కామేపల్లి లో వర్షం

కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:



కామేపల్లి లో ఉరుములు, మెరుపులతో మంగళవారం వర్షం కురిసింది. మండు వేసవిలో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఆకాశం మేఘావృతమై ఉరుములతో కూడిన వర్షం కురిసింది. కొన్ని రోజులుగా ఎండలతో అతలాకుత లమవుతున్న ప్రజలు వర్షం రాకతో ఉపశమనం పొందారు. కాగా వర్షం రాకతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

## వేసవి దుక్కులతో రైతులకు ప్రయోజనం

### కలుపు సమస్య తగ్గుముఖం: ఏవో బి.తారాదేవి

కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:



వేసవి దుక్కులు చేయడం వల్ల రైతులకు ప్రయోజనం ఉంటుందని కామేపల్లి మండల వ్యవసాయ అధికారిని బి.తారా దేవి మంగళవారం అన్నారు. ఎంబీ ప్లవ్తో 30 సెం.మీ లోతులో వేసవి దుక్కులు చేసుకోవాలన్నారు. వేసవి దుక్కుల వల్ల కలుపు మొక్కలైన తుంగ, గరకలు వేళ్లతో సహా తొలగించడం, అధిక సూర్య రశ్మికి ఇవి ఎండిపోవడం వల్ల కలుపు సమస్య తగ్గుముఖం పడుతుందన్నారు.

## గెలుపు ఓటమిలపై ఎవరి ధీమా వారిదే

కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:

పార్లమెంటు ఎన్నికలలో గెలుపు ఓటమిలపై కామేపల్లి మండలంలో ఎవరి ధీమా వారే వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మూడు పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి బరిలో నిలిచారు. అయితే గెలుపు ఓటమిలపై నాయకులు మాట్లాడుతూ తమకు తామే భారీ మెజారిటీతో గెలుపొందామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు పంపిణీ విషయంలో జరిగిన కొన్ని లోటు పాట్లపై సమీక్షిస్తూ ఎవరికి వారే గెలుస్తామని ఆశాభావం ను వ్యక్తం చేస్తున్నారు.

## గెలుపు ధీమాలో రాజకీయ పక్షాలు

### కూడికలు, తీసివేతల్లో శ్రేణులు నిమగ్నం

కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:

పార్లమెంట్ ఎన్నికలు ముగియటంతో మహబూబాబాద్ అభ్యర్థుల గెలుపు విషయమై రాజకీయ పక్షాలు ధీమాను వ్యక్తం చేస్తున్నాయి. తమ అభ్యర్థి గెలుపు తథ్యమంటే లేదు మా అభ్యర్థి గెలుపు తథ్యమని ధీమాను వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల వారీగా ముఖ్యంగా బూత్‌ల వారీగా పోలైన ఓట్ల విషయమై ప్రధాన పార్టీలు వారి మద్దతు దారులు, అభిమానులు చర్చించుకుంటున్నారు. తమ అభ్యర్థికే ఎక్కువగా ఓట్లు పోలయ్యాయని కొందరు,లేదు తమ అభ్యర్థికే ఎక్కువగా ఓట్లు పోలయ్యాయని మరికొందరు పేర్కొంటున్నారు. గెలుపు విషయమై ప్రధాన రాజకీయ పక్షాలు బాహాటంగా ధీమాను వ్యక్తం చేస్తున్నాయి. ఈవిఎంలో ఫలితాలు దాగి ఉండగా రాజకీయ పక్షాలు మాత్రంమేకపోతు గంబీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. గ్రామ స్థాయి కార్యకర్త నుండి మండల స్థాయి నేత వరకు పోలైన ఓట్లు, అభ్యర్థులకు పడిన ఓట్లపై కూడికలు, తీసివేతల పనుల్లో నిమగ్నమయ్యారు. అదే విధంగా అందజేసిన డబ్బులు ఓటర్లందరికీ ప్రథమ, ద్వితీయశ్రేణి నేతలు పంపిణీ చేసారా లేదా ఓటరు మహాశయులు ఏ విధంగా తీర్పు నివ్వబోతున్నారుఓ పార్టీ డబ్బు పంపిణీ చేయక పోవడం వలన తమకు లాభమా,నష్టమా అనే విషయమై కూడా ఎడతెరిపి లేకుండా చర్చలు సాగిస్తున్నారు. ఒకవైపు గెలుపుపై ధీమాను వ్యక్తం చేస్తూనే మరోవైపు కూడికలు తీసివేతల్లో నిమగ్నమయ్యారు. గత మూడు రోజులుగా మూసివేసిన మద్యం షాపులు పోలింగ్ రాత్రి తిరిగి తెరుచుకోవటంతో యమ గిరాకీ ఏర్పడింది. మందు ప్రియులు మద్యం సేవించి ఉత్కంఠ నుండి ఉపశమనం పొందుతున్నారు. ఏదీ ఏమైనా మండల వ్యాప్తంగా పోలైన ఓట్లు, అభ్యర్థులకు పడిన ఓట్లు, ఓటర్ల తీర్పు ఫలితాల వెల్లడి, అభ్యర్థుల భవితవ్యంపై చర్చోపచర్చలు సాగిస్తున్నారు. దీంతో పోలింగ్ ముగిసినప్పటికీ పల్లెల్లో రాజకీయ ఉత్కంఠత నెలకొనే ఉంది. వచ్చే నెల 4న ఫలితాల వెల్లడి అయ్యేంత వరకు గ్రామసీమల్లో ఇదే పరిస్థితి కొనసాగనుంది.

## ఆశగా ఎదురుచూస్తున్న ఓటర్లు

కామేపల్లి మండల వ్యాప్తంగా ఎన్నికల ఫలితాలపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. వచ్చే నెల 4న వెల్లువడనున్న మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఫలితాలపై చర్చలు ఎడతెరిపి లేకుండా సాగుతున్నాయి. పోలింగ్ ప్రక్రియ ముగియడంతో అందరు ఫలితాలపైనే దృష్టి సారించారు. మునుపెన్నడూ ఇంత సుదీర్ఘంగా ఫలితాల కొరకు ప్రజలు, ఓటర్లు వేచిచూడలేదు. ఫలితాలను విడుదలచేస్తే కాని ఉత్కంఠకు తెరపడే విధంగా లేదు. ఉత్కంఠత నుండి బయటపడేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## మజ్జిగ పంపిణీని సద్వినియోగం చేసుకోండి



నేలకొండపల్లి, మే 14 ప్రభాతవార్త:

వేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన మజ్జిగ, మంచినీళ్ళ పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల చిన్నలింగస్వామి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని ఎస్‌బిఐ బ్యాంక్ బ్రాంచ్ వద్ద భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజిగ, మంచినీళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ప్రతినిధులు వెన్నపూసల సీతారాములు, పీర్లెస్‌చారీ, రేలా నర్సింహారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ ఘన విజయం సాధించడం ఖాయం : గింజల



కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో విజయం సాధించటం ఖాయమని కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం కొత్త లింగాలలో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ .కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసింది ఏమి లేదని ప్రజలు గ్రహించారని తెలిపారు. మండలం లో ఏ బూత్ లో చూసినా కాంగ్రెస్ ప్రభంజనం కనిపిస్తుందన్నారు. మొత్తం ఓట్లు 35,199లో 26,429 ఓట్లు పోల్ కావడం జరిగిందని ప్రతి బూతులో అత్యధిక మెజార్టీ రావడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల పనిచేశారని, శాసనసభ్యులు కోరం కనకయ్య అన్ని మండలాలు తిరుగుతూ నాయకులను కార్యకర్తలను సమన్వయ పరుస్తూ, కష్టపడి పని చేశారని, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇల్లందు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మండల సీపీఎం,సీపీఐ, టీడీపీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ప్రతి గ్రామంలో ఎండ సైతం లెక్కచేయకుండా కష్టపడ్డ గ్రామ నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ రుణపడి ఉంటుందని, ఎన్నికలలో పాల్గొన్న మహిళలు ,యువత,ప్రజలు ఓటింగ్‌లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ హస్తం గుర్తుపై ఓటేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికలలో బలరాం నాయక్ 2లక్షలకు పైగా మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్య నారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, సొసైటీ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వరికొల్లు సైదులు, నాయకులు ఇమ్మడి రామనాథం, నల్లమోతు వెంకటనర్సయ్య, మాలోతు బావుసింగ్ పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట భద్రత





## ఈవీఎంల తరలింపు ప్రక్రియ పూర్తి

### స్ట్రాంగ్‌రూమును తనిఖీ చేసిన జిల్లా రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్

**ఖమ్మం, మే 14, ప్రభాతవార్త:**
ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తయిందని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్‌రూమ్‌లలో ఈవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియను ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.సంజయ్‌తో జి కోల్టేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం,అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్‌లకు సంబందించిన ఈవిఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించి భద్రపరిచామని తెలిపారు.ఈవిఎం యంత్రాలు స్ట్రాంగ్‌రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను తరలించామని కలెక్టర్ తెలిపారు. ఈవిఎంలకు మూడంచెల పటిష్ట భద్రత కల్పించినట్లు ఆయన అన్నారు. సీఆర్పీఎఫ్, ఆర్మ్ స్థానిక పోలీసులు భద్రతగా నిరంతరం 24/7 కాపలా కాస్తారన్నారు. స్ట్రాంగ్ రూంకు అన్ని వైపులా సిసి కెమెరాలు, టెర్రస్ పై నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. సిసి కెమెరాల పుటేజ్‌లు చూడడానికి టెలివిజన్‌లు ఏర్పాటు చేశామన్నారు.సిసి కెమెరాలు అంతరాయం లేకుండా పనిచేయుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. అభ్యర్ధులు, అభ్యర్థుల ఏజెంట్లు వచ్చి టెలివిజన్‌లో సిసి కెమెరాల పరిశీలించవచ్చని, పాసులు ఉన్నవారు స్ట్రాంగ్‌రూంల వద్దకు వెళ్లి పర్యవేక్షణ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, సహాయ ఎన్నికల అధికారులు ఆదర్శ్‌సురభి, బి.సత్యప్రసాద్, వేణుగోపాల్, ఎం.రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు అభినందనలు

### -భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా





**భద్రాచలం ప్రభాతవార్త:**
మహబూబాబాద్ (ఎస్‌టీ) పీసీ 119-(ఎస్‌టీ) భద్రాచలం నియోజకవర్గంలోని పార్లమెంటు ఎన్నికల ఓటర్ ప్రక్రియ సెక్టర్ల వారీగా అన్ని పోలింగ్ స్టేషన్‌లలో ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా జరగడంతో ఏఎస్‌పి పారితోష్ పంకజ్, ఏఆర్‌ఓ దామోదర్ రావు, పోలింగ్ సిబ్బందికి ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. సోమవారం రాత్రి భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఓటింగ్ ప్రక్రియ పూర్తికాగానే పోలింగ్ సామాగ్రి తీసుకొని వచ్చిన పోలింగ్ సిబ్బంది నుండి పోలింగ్ సామాగ్రి ఈవీఎం మిషన్ వివి ప్యాట్లు తీసుకొని భద్రపరిచిన సామాగ్రిని రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భద్రాచలం నియోజకవర్గంలో 176 పోలింగ్ స్టేషన్‌లలో సెక్టార్ల వారీగా వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్‌లకు వెళ్లిన పోలింగ్ సిబ్బంది పోలింగ్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఉదయం 5:30 గంటలకు ఏజెంట్లు సమక్షంలో మాక్ పోల్ నిర్వహించి 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ పర్సంటేజ్‌ను జిల్లా పోలింగ్ అధికారికి పంపించడంతో ఆ నియోజకవర్గం యొక్క పోలింగ్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరుగుతుందని పై అధికారుల దృష్టికి రావడం చాలా సంతోషమని అన్నారు. మారుమూల సమస్యాత్మక మండలాలైన చర్ల, దుమ్ముగూడెం పోలింగ్ స్టేషన్‌లలో సెక్టార్లకు సంబంధించిన పోలింగ్ స్టేషన్‌ల పోలింగ్ ప్రక్రియ ముగియగానే ప్రత్యేక పోలీస్, సిఆర్పిఎఫ్ బలగాల సెక్యూరిటీతో పోలింగ్ సామాగ్రిని ముందుగా తెప్పించుకోవడంతో ఎటువంటి తప్పిదాలు జరగలేదని అన్నారు.. ప్రతి సెక్టార్ రూటులవారీగా పోలింగ్ స్టేషన్‌లను బట్టి సిబ్బందిని చేరవేయడానికి రెండు బస్సుల చొప్పున కేటాయించి, 176 పోలింగ్ స్టేషన్‌లకు గాను 25 మంది సెక్టట్ అధికారులు, 120 మంది మైక్రో అబ్జర్వర్లు, ప్రతి పోలింగ్ స్టేషన్‌కు పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, రిజర్వ్‌గా పోలింగ్ సిబ్బందితో కలిపి 844 మందిని పంపడంతో పోలింగ్ ప్రక్రియ చాలా సులభంగా జరిగిందని అన్నారు. అదేవిధంగా సెక్టార్ల వారీగా తిరిగి పోలింగ్ సిబ్బందిని తీసుకొని రావడం జరిగిందని అన్నారు. ఎన్నికల విధులకు వెళ్లే పోలింగ్ స్టేషన్‌లకకు ఎండాకలంను దృష్టిలో పెట్టుకొని వారు అలసటకు గురికాకుండా ముందు జాగ్రత్తగా గ్లూకోస్ డీ పాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రతి పోలింగ్ స్టేషన్‌కు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్‌లలో కరెంటు, మంచినీటి సౌకర్యంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, పోలింగ్ స్టేషన్‌ల వారీగా నియమించబడ్డ సెక్టర్ అధికారులు వారి రూటులవారీగా పోలింగ్ సిబ్బందిని తీసుకొని రావడం జరిగిందని, సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ అయిపోయే సమయంలో ఓటర్లు కొన్ని పోలింగ్ స్టేషన్‌లలో ఓటు వేయడానికి లైన్‌లో ఉండడంతో వారికి ప్రత్యేకంగా తయారు చేసిన స్లిప్పులను అందించి ఓటింగ్ ప్రక్రియ అయిపోగానే సామాన్లన్నీ జాగ్రత్తగా తీసుకొని భద్రత నడుమ సిబ్బందిని తీసుకొని రావడం జరిగిందని, సెక్టరల్ అధికారుల నుండి మొదలకొని పిఓలు, ఏపీవోలు, ఓపీఓలు, పోలింగ్ స్టేషన్‌లో వివిధ పనులకు నియమించిన సిబ్బంది అందరూ కలిసినట్టుగా ఉండి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతారణంలో పోలింగ్ ప్రక్రియ జరిగే విధంగా కృషి చేశారని ఆమె అన్నారు. పోలింగ్ స్టేషన్‌ల వారీగా ఓటింగ్ ప్రక్రియ జరిగిన ఈవీఎం మిషన్లు వివి ప్యాట్లు ఇతర సామాగ్రి అన్ని కరెక్ట్‌గా ఉన్నాయా లేవా సరిచూసుకొని వివి ప్యాట్లు ఈవీఎం మిషన్‌ల సీలు ఏఆర్‌ఓ పరిశీలించి వాటిని పెట్టెలలో భద్రపరిచి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక భద్రత నడుమ తీసుకొని వెళ్లి స్ట్రాంగ్ రూములలో చేరవేయాలని అన్నారు. అనంతరం పోలింగ్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించి ఎటువంటి తప్పిదాలు లేకుండా అన్ని పూరించి భద్రపరచాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించిన పోలింగ్ సిబ్బందితో పాటు సెక్టరల్ అధికారులకు ఎన్నికల సామాగ్రి చేరవేయడానికి పనులు చేసిన వర్కర్లకు అలాగే పోలీస్, సిఆర్పిఎఫ్ జవాన్లకు, వైద్య బృందానికి, గ్రామపంచాయతీ వర్కర్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, నయాబ్ తహసిల్దార్ ఎలక్షన్ మహీధర్, ఏఈఓ వెలుపల శ్రీనివాస్, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి



**కొత్తగూడెం లీగల్, మే 14 – ప్రభాతవార్త:**
జిల్లా కోర్టులో జూన్ 8వ తేదీన శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వారి మీద కానీ, మీ బందువుల మీద కానీ ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, భూ తగాదాలకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు కేసులు, టెలీఫోన్ కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైం కేసులు ఈ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకొని కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జాతీయ లోక్ ఆదాలత్‌ను విజయవంతం చేయండి

**ఖమ్మం లీగల్, మే 14, ప్రభాతవార్త:**



జూన్ 8న నిర్వహించుటకు జాతీయ లోక్ ఆదాలత్‌ను విజయవంతం చేయాలని, దీని నిమిత్తమై తక్షణం చర్యలను ప్రారంభించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ అన్నారు. మంగళవారం సాయంత్రం న్యాయమూర్తి లోక్‌ఆదాలత్ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలను ఇతర న్యాయమూర్తులతో సమావేశం నిర్వహించారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులను ప్రత్యేక శ్రద్ధతో గుర్తించి కక్షిదారులకు నోటీసులు పంపేలా చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి మెజిస్ట్రేట్‌లను ఆదేశించారు. చెల్లని చెక్కుల కేసులు, భార్యభర్తల మద్యతగాదాలు పరిష్కారానికి సంబంధించిన అన్ని కేసులు కూడా పరిష్కారమవుతాయి కాబట్టి అలాంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. కక్షిదారులకు లోక్‌ఆదాలత్ ప్రయోజనాలను వివరించి వారిని రాజీదిశగా ప్రోత్సహించాలన్నారు. సివిల్ కేసులో ముఖ్యంగా రుణ వసూల కేసుల్లో సులభ వాయిదాల రూపంలో కూడా అప్పు చెల్లించే విధంగా రాజీ పడవచ్చని, ఇట్టి కేసులో లోక్ ఆదాలత్ ఇచ్చే ఆవార్డును చట్ట ప్రకారం అమలు చేయవచ్చన్నారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.ఉమాదేవి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి వి.అపర్ణ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.వి.చంద్రశేఖర్‌రావు, అదనపు సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎం.కల్పన, రెండవ అదనపు మెజిస్ట్రేట్ వై.బిందు ప్రియ, మూడవ అదనపు మెజిస్ట్రేట్ వి.మాధవిలు పాల్గొన్నారు.

## ఓపెన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోండి

### - ఖమ్మం డిస్టిక్ పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ మనోజ్‌కుమార్

**కార్పొరేషన్, మే14, ప్రభాతవార్త:**
ఖమ్మం, భద్రాద్రి జిల్లా జూనియర్స్, సీనియర్స్ విభాగంలో ఖమ్మం జిల్లా పవర్ లిఫ్టింగ్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 2న నిర్వహించనున్న మహిళా, పురుషుల ఓపెన్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం డిస్టిక్ పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ మనోజ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఖమ్మం నగరంలోని టిఎన్జీవోస్ ఫంక్షన్‌హాల్‌లో సాయంత్రం నాలుగు గంటలకు ఓన్లీ ఖమ్మం ఓపెన్ బాడీ బిల్డింగ్ చాంపియన్ జరుగుతుందని ఇది కేవలం ఎంకరేజ్‌మెంట్ కోసమే వారు తెలియజేశారు. ఒక్కొక్క కాంపిటిషన్‌కు ఎంట్రీ ఫీజు రూ.300/-లు ఉంటుందన్నారు. ఇందులో కాంపిటిషన్ సర్టిఫికేట్స్‌కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో మాస్టర్లు కూడా పాల్గొనవచ్చున్నారు. ఈ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సెలక్ట్ అయిన వారు జూలైలో 6,7లో జరిగే సీనియర్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో అర్హతను పొందుతారన్నారు. క్రీడాకారులందరికి టిఫిన్, బోజనం ఏర్పాటు చేయబడుతుందన్నారు.ఈ పొటీలో పాల్గొను క్రీడాకారులందరు రౌండ్ నెక్ టీ షర్టు, షాట్ తప్పనిసరిగా తీసుకొని రావాలని వారు తెలియజేశారు. మరిన్ని వివరాలకు సిహెచ్ మనోజ్‌కుమార్ 9704882828, జె.సతీష్‌కుమార్ 9701160406 నెంబర్లకు సంప్రదించవచ్చున్నారు.